Regd No. N 45 / M 3813

వెల ఒక అణా

గోలకొండపత్రిక

102806

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమనం॥ వైశాఖ బ॥ ౬ (౨౫-౫-౧౯౪౦.) గురువారము సంచిక ౪

బెల్జియం రాజు యుద్ధము విరమించుట

ఉత్తరఫ్రాన్సులో ఘోరయుద్ధము

బూలోను జర్మనుల వశమగుట

మే ౨౨వ తేది ఉదయం ౯ గం ల వరకు కలే ఫ్రెంచివారివశములో నుండుట

మే ౨౨వ తేది మొదలుకొని ౨౩వ తేదివరకు వచ్చిన యుద్ధవార్తలనుబట్టి చూడ యుద్ధస్థితి చాల ఘోరముగయున్నది ఉత్తరఫ్రాన్సులో ఉభయ పక్షముల విమానములును, పదాతిదళములును ఘోరముగా పోరాడుచున్నవి, జర్మనుసేనయొక్క బలము చాలఎక్కువగానున్నట్లు వార్తలన్నియు తెలుపుచున్నవి కోట్లాటలు కోట్లాటలు, మరఫిరంగులు మరఫిరంగులు, విమానములు విమానములు అనేక ముఖ్యస్థానములవద్ద యుద్ధముచేయుచున్నవి

మాంట్మెడీ ప్రాంతములో మే ౨౨వ తేదీనాడు మిత్రమండలిసేనలు జర్మనుసేవలను వెనుకకు తరుమగొట్టగలిగినవనుచున్నారు కోర్ట్రే ప్రాంతములోను ఇట్లే జరిగినదట సోమ్‌నదిమీద ఫ్రెంచిసేనలు ముందుకుజరిగెను మ్యూజునదికిని యెస్కేనదికిని మధ్య శత్రుసేనకు ఫ్రెంచిసేన చాల నష్టముకలిగించెను వాలెన్సియానీస్, కాంబ్రే, అర్రాస్‌లలో యుద్ధము చెప్పబడెను కోర్ట్రేవద్దను, దానికి దక్షిణమునను ఫ్రెంచి బెల్జియంసేనలు జర్మనుసేనలను తరుమగొట్టెను అర్రాస్‌కు వాయవ్యదిశన క్రొత్తజర్మనుసేనలు చేర్చబడెను ఇంతవరకు మే ౨౨వ తేది వార్తలు ఇక మే ౨౩వ తేదిలో అబెవిల్లీనుండి పెరోనీవరకును ఫ్రెంచిసేనలు జర్మనుసేనల పోరాటమును ప్రతిఘటించి అనేకగ్రామాలను, కంటకములను వాపసుగైకొనగలిగెను ఏమియున్నను బాపామునుమధ్య నందును ఫ్రెంచివారు సన్నముగ చేసినారు అర్గోనులో ఫ్రెంచివారు మే ౨౨వ తేదినాడు పోగొట్టుకొన్న కొంతప్రదేశమును తిరిగిపట్టుకొనిరి

మిత్రమండలివారు జర్మనులకును, జర్మనులు మిత్రమండలివారికిని తమతమకంటె ఎక్కువ నష్టములు కలిగించినవనుచున్నారు

ఇక జర్మనుల విజయములను చూచెదము మే ౨౨వ తేది మధ్యాహ్నము ఫ్రాన్సు ఉత్తరపు కొసనుసముద్రపుతీరమున బూలోనుఅనురేవు పట్టణము జర్మనులవశమయ్యెను దానికిసమీపమున కలేఅనురేవుపట్టణము తమకువశమయ్యెనని జర్మనులు మే ౨౪వ తేదినాడు ప్రకటించుకొనినారు మే ౨౩ తేదీ ఉదయము ౯గంటలవరకు అది ఫ్రెంచిసేనల వశమందేయుండినట్లు ఫ్రెంచివారు చెప్పినారు సోంనదిని కొన్నిచో దాటిన జర్మనుసేనలు దక్షిణమునకు చాలదూరము నడువగలిగినవి, వాలెన్సియనీస్ ప్రాంతములో ఫ్రెంచిసేనలు చాలదూరము పోరాడినతర్వాత ఆప్రదేశమును ఖాళీచేసెను అర్లాయిన్ ప్రదేశములో జర్మనులకు కొన్ని స్థానములు చిక్కినవి మెనినకు ఉత్తరమున శత్రుసేనలను చొచ్చుకొని యాప్రెం వరకుపోతిమని జర్మనులుచెప్పుచున్నారు

బెల్జియం యుద్ధం మానుట

బెల్జియంలో బెల్జియం సేనల పక్షమున బ్రిటిషుసేనలు అసంఖ్యాకముగా జర్మనుసేనలు నెదుర్కొని మే ౨౬వ, ౨౭వ తేదులలో రెంటిలోను పోరాడినవి కాని, తుదకు బెల్జియం మంత్రివర్గమువారి సలహాకు వ్యతిరేక

యం రాజుగారు యుద్ధము మానుకొనిరనియు అందుచే బెల్జియమును నష్టపోవని వీలులేదనియు ఇకమీద బ్రిటెను, ఫ్రాన్సులు రెండే మిత్రమండలిగా పోరాడుననియు, ఫ్రెంచి ప్రధాని రేనాడుగారు మే ౨౮వ తేదినాడు ప్రకటించినారు

బ్రిటను ఆగ్నేయ సముద్రతీర భాగము ఖాళీ

ఇది ఇట్లుండ బ్రిటను ఆగ్నేయ సముద్రతీర భాగమందు ౧౫ పట్టణములు ఖాళీచేయబడుచున్నవి ఈ పట్టణములు జర్మనీకి ఫ్రాన్సు ఉత్తరసముద్రతీరమందు చిక్కిన బూలోనుపట్టణము, తమవశమైనదని జర్మనులు చెప్పుచున్నట్టియు తమ వశమందే యున్నదని ఫ్రెంచివారు చెప్పుచున్నట్టియు కలేరేవు పట్టణమునకును ఎదురుగా చాల సమీపములోనున్నవి

బ్రిటిషు పట్టణములపై జర్మను విమానాలు

బ్రిటనులో తూర్పుకెంటుపైకి శత్రువిమానములు వచ్చుచుండినట్లు మే ౨౪వ తేదినాడు ఉదయము హెచ్చరిక గావించబడెను పట్టణముపై బాంబులుపడలేదు గాని దూరముగా సముద్రతీరమువద్ద బాంబులుపడినట్లు తెలియుచున్నది

బ్రిటిషువారి "కాసెక్సు," "గార్డ్ ఎబాయ్‌న్", అనుఓడలు జర్మనులచే సముద్రములో ముంచబడినవట

మాల్టానుండి అమెరికనులఖాళీ

మాల్టానుండి అమెరికనులు లేచిపోవలసినదని అమెరికాప్రభుత్వాధికారులు తమవారికి సలహానిచ్చినారు

ఇటలీ సన్నాహములు

ఇటలీలో ముసోలినిగారు అధికముగా సైనికాధికారులతోను, వైమానిక, నావికాధికారులతోను ఆలోచనలు చేయుచున్నారు వారేటు మాటనది బోధపడుటలేదు ఇటలీ విదే

శాంగమంత్రి కౌంట్ సియానో గారి పత్రికయగు "టెలిగ్రాఫ్" రొమ్కా సంపాదకుడు సైనార్ అన్సాల్డోగారు ఒక బ్రాడ్‌కాస్టుభాషణములో ఇట్లుచెప్పిరి

"మిత్రమండలిపై హిట్లరు వేయు ప్రతిదెబ్బకును లెక్కపెట్టి ఒకదెబ్బను మేము మారంగముగ మధ్యధరాసముద్రప్రాంతములో వేసెదము, ఈమధ్యధరాసముద్రద్వారమగు జిబ్రాల్టరులో బ్రిటిషు అధికారులు రాత్రివేళల సైనికులుతప్ప మరెవ్వరును సంచరించరాదని నిషేధించినారు

హంగరీ సన్నాహములు

రష్యా ప్రధానపట్టణమగు మాస్కోలో హంగరీ ప్రభుత్వప్రతినిధియగు అధికారితో రష్యా విదేశాంగమంత్రి మాలొటొవ్ యమును భంగపర

చేకుద్దేశ్యము రష్యాకులేదని అభయమిచ్చినారు కాని రష్యాసేనలు యుక్రేనియానుండిహంగరీజర్మనీలమధ్య సరిహద్దుపైనున్న కేలనదముమున్నవో బోధపడుటలేదు హంగరీమాత్రము ఇంతవరకు సేనలో చేర్చుకొననివారలనుకూడ సేనలోకి చేర్చుకొనుచున్నది

రష్యాతో బ్రిటను సంప్రతింపులు

బ్రిటనులో రష్యారాయబారి బ్రిటిషు విదేశాంగమంత్రితో సంభాషణలందు రష్యా బ్రిటనుతో వర్తకపు ఒడంబడిక గావించుకొనుటయందు జర్మనీకి సహాయముచేయుచుండరాదను షరతును రష్యా అంగీకరించదని స్పష్టపరచెను అందు

పై సంభాషణలుసాగుట కష్టముకాగా, ఈ క్లిష్టసమయములో లాయడ్ జార్జిగారినిరష్యాకు పంపుటమంచిదని కొందరనుకొనిరి ఇప్పుడు బ్రిటిషువారు సర్ స్టాఫోర్డుక్రిప్సు గారిని రష్యాకుపంపి ఒక ఒడంబడిక కుదుర్చుకొనగోరుచున్నట్లు తెలియుచున్నది ఈసంగతి రష్యాకు తెల్పగారష్యానుండి ఏకోఒకజవాబు రావ వచ్చినదట క్రిప్సుగారుప్రారంభవిషయాలను మాట్లాడుటకై రష్యాకుపోవు విమానములో మే ౨౭వ తేదినాడు పోయినారట

ఐర్లాండు సన్నాహము

ఐర్లాండులో సేనలు యుద్ధమునకు తగియుండునట్లు తయారుచేయబడుచున్నవి

యుద్ధములో మిత్రమండలి విజయమునకై ప్రార్థనలు

మ ఘ వ ప్రభువుగారు పాల్గొనుట

హైదరాబాదు (దక్కన్), తే౨౫-౫

నేడుసాయంత్రము ౫గంటలకు మక్కామసీదులో యుద్ధమునందు మిత్రమండలి విజయమునకై ప్రార్థనలు జరుపబడెను

సరిగా ౫ గం ౪౫లకు మ ఘ వ ప్రభువుగారు విజయముచేసి, శ్రేణితోపాటు నమాజుచేసిరి, నమాజు సంపూర్తియైనపిమ్మట ఖతీబు [illegible] హం రశీదుగారు భగవంతుని [illegible]

"భగవంతా! విశ్వమందల్ల [illegible] సురక్షితముగావించుము, [illegible] మును చల్లగావించుము, ముసల్మానుల రక్షకులగు ఇంగ్లీషువారికి యుద్ధములో విజయము ప్రసాదించుము" అని ప్రార్థించుచు పలికిరి, ఈవిధముగా ప్రార్థనలు ౬గంటలవరకు జరిగెను ఈ ప్రార్థనలో సర్కారు పెద్ద ఉద్యోగులుకూడ యుండిరి,

రైట్ ఆనరబిల్ సర్ అక్బరు హైదరిగారు నవాబు ఖుస్రూజంగు బహద్దర్ గారు మా॥ సయ్యదు అబూహమూసేటుగారు నవాబు రహమత్‌యార్‌జంగు బహద్దరుగారు మా॥ అలీఖుద్దీను అహమదుగారు ప్రార్థనలో పాల్గొనియుండిరి.

ఇంకా ముఖ్యమైన మసీదులలో మందిరములలో చర్చిలలో ప్రార్థనలకై ఏర్పాట్లు చేయబడెను ఈసాయంత్రం బాలికలకు బాలబాలికలు ప్రార్థనలు సలిపిరి మిఠాయికూడ పంచిపెట్టబడెను

మందిరములలో

నేడు అన్ని మందిరములలో యుద్ధవిజయమునకై ప్రార్థనలు సలుపబడెను ౫౪ గం అతిలక్ష్మినారాయణ మందిరములో రాజా చందూలాలు మహల్లాలో బ్రాజ, ఘాన్సీపేట బాబా నారాయణదాసు మఠములో కాచిగూడ అర్యసమాజ మందిరములో ప్రార్థనలు సలుపబడెను

జామామసీదులో

సికింద్రాబాదు జామామసీదులో, నమాజుయనపిమ్మట ప్రార్థనలు సలుపబడెను

హైద్రాబాదు సెయింటుజార్జి

సెయింట్ జార్జిచర్చిలో ప్రార్థనలుసలుపబడెను ఇందులో సర్కారు పెద్దఉద్యోగస్థులు పాల్గొనియుండిరి ఇంకా సికింద్రాబాదు బజారుసెయింటుజాను సలిపిరి విద్యార్థులు [illegible]

నర్సాపూర్ సదరుల్ మహాం

హైదరాబాదు (దక్కన్), తే౨౫-౫

మెదకునుండి నిజామాబాదు నవాబు ఆలీ నవాజజంగు బహద్దరు జహవరు గారి [illegible] సదరుల్ మహాంగా నియమించినారు

ప్రజాపరిపాలన నిలచుటకు ఆధారములు

ప్రజాపరిపాలన నియంతృపాలనల భేదములు

(బెజ్జారంకు సి. ఎల్. గారు)

"ప్రజారము అండ్ సెంచరీ" అను అమెరికా దేశపు మాసపత్రికలో సుప్రసిద్ధ గ్రంథకర్తయగు ఏర్ ట్రాంసురసెలు గారు ఈ క్రింది వ్యాసము వ్రాసినారు—

ప్రభుత్వాధికారమును దాక్షిణ్యముతో నుపయోగింపవచ్చునా? ఈ ప్రశ్నకు ప్రత్యుత్తరమొసంగునప్పుడు మనము కేవలము ఈనాటిపరిస్థితులను మాత్రమే ఆలోచింపరాదు. పూర్వచరిత్రమును జూచి విచారింపవలసియున్నది. పరిపాలకులెంత నిరంకుశాధికారమును చెలాయింపసాహసింతురు? ఈ నిరంకుశాధికారమును ప్రజలెంతవరకు భరింపగలుగుదురు? ఈ సమస్యవిచారణీయము. పరిపాలకులెంత నిరంకుశముగా ప్రవర్తించినను ప్రజలు యెదురు తిరగని ఉదాహరణములెన్నియో కలవు. అధికారులేమాత్రము కొంచెము హెచ్చుగా నిరంకుశాధికారమును చూపినను ప్రజలు యెదురుతిరిగిన సందర్భములు కలవు. ఇట్టిభేదము లెందుకు కలుగుచున్నవో మనము తెలిసికొనవలెను.

అధికార ప్రయోగదాక్షిణ్యము

ఈనాటిజర్మనీ డెన్మార్కు ప్రభుత్వములవిషయమై విచారింపుడు, ఈ రెండుదేశములను ఇరుగుపొరుగురాజ్యములే. జాతియందును, మతమునందును, భాషయందును ఈ రెండుదేశములు ఒక్కటేగా నున్నవి. ఐనను జర్మనీలో తీవ్రనిరంకుశపాలనము ప్రబలియున్నది. కఠినమైన పరిపాలనము ప్రబలియున్నది. డెన్మార్కునందు ప్రజాప్రతినిధిప్రభుత్వము, దాక్షిణ్యసమన్వితమగు ప్రభుత్వము ప్రబలియున్నది. జాతిభేదములవలన నీ తారతమ్యము కలుగుచున్నదను భావము ఈ ఉదాహరణచే పరిహరింపబడుచున్నది. జర్మనీవారును డెన్మార్కుప్రజలును ఒకజాతివారలైనను చరిత్రయందున, సంప్రదాయములయందును, ఆవకాశములయందును చాల భేదములు కలిగియున్నారు. జాతిలక్షణములను కలిగించునవి ఇవియే. అధికారము దాక్షిణ్యసమన్వితము గానించుటకుగూడ నివియే సాధనభూతములు కావలెనని యున్నవి.

అధికారమును నిరంకుశముగా నుపయోగింపకుండచేయుటకే ప్రజాప్రతినిధిప్రభుత్వ పద్ధతి స్థాపింపబడెను. కాని అది చాలజయప్రదముకాలేదు. నార్వే, స్వీడన్, డెన్మార్కు, హాలెండు, స్విట్జర్లాండుదేశములలో ప్రజాప్రతినిధి ప్రభుత్వము చాలవరకు జయప్రదమైనది. వీని తరువాత అమెరికా సంయుక్తరాష్ట్రములను లెక్కచేయవచ్చును. కాని అమెరికాలో ప్రజాప్రతినిధిపద్ధతివలన నీగ్రోలకున్యాయము కలుగకపోయెను. మరియు కార్మికతగాదాలలో పోలీసులు సైనికులను తోడ్పడుటచే ప్రభుత్వమువారు చేయజాలకపోయిరి. ఇంగ్లాండు, ఫ్రాంసుదేశములలో ప్రజాప్రతినిధిప్రభుత్వము లేర్పడినను వానికిగల సామ్రాజ్యములలో నిట్టిప్రజాప్రతినిధి పద్ధతిలేదు. జర్మనీ, ఇటలీలలో కొంతకాలము ప్రజాప్రతినిధిప్రభుత్వమేర్పడి తరువాతరద్దుచేయబడెను. ప్రజాప్రతినిధిపద్ధతివలన ప్రయోజనములేదని అదేశములలో నత్యధికసంఖ్యాకులతలచిరి. రష్యా, ఆసియా, ఆఫ్రికాలలో ప్రజాప్రతినిధిప్రభుత్వములు కొంతకాలమైనను కొనసాగలేదు. ఇప్పుడు ప్రజాప్రతినిధిప్రభుత్వములుగా నున్న దేశములు ఎల్లప్పుడునట్టివికాకుండెను.

ప్రజా ప్రతినిధిపాలన షరతులు

ప్రజాప్రతినిధి ప్రభుత్వము బాగుగా జరుగవలెనన్న మూడు షరతులవసరము —

1. విద్యావంతులగు ప్రజలు,
2. కొంతవరకు వైజ్ఞానికసమత్వము,
3. విదేశములతో సంబంధముకంటే దేశవ్యవహారములలో ఎక్కువశ్రద్ధ.

ఈ షరతులలో మొదటిదానివిషయమై చెప్పవలసినది చాలకలదు. కాని యిప్పుడు ఒక్క విషయముమాత్రము చెప్పెదను. జనులలో నధిక సంఖ్యాకులు చదువనేర్చినవారు కాకపోయినయెడల వారు రాజకీయసమస్యలను బాగుగా అర్థముచేసికొనజాలరు. వైజ్ఞానికసమత్వమనునది చాల అస్పష్టమైనపదము. దీనిని నేనువివరింపనుగాని జాతి, మత, భాషలయందు విభేదము లున్నను సామరస్యములోనున్న వైజ్ఞానికసమత్వము స్విట్జర్లాండుదేశములో కలదు. పొంతాల

లలో ఎక్కువమందిగల ప్రజలుసైతము దేశాభిమానమును దీనినిబట్టి వచ్చును. స్విట్జర్లాండు ప్రజలకు బాల్యమాదిగా విలియమ్ టెల్ అనునటువంటి అపర్వసాహసిక వీరపురుషుడు స్వాతంత్ర్యప్రకటనమును భక్తితో పూజింతువారు. అమెరికాదేశస్థుడు, ఇంగ్లీషువాడు స్పానిష్ ఆర్మడాను, వాటర్లూ యుద్ధమును తలచుకొని ఉప్పొంగుచుందురు. ఫ్రెంచివారు, రివల్యూషన్ అనగా అభివృద్ధి నిరోధకులు కాని ఫ్రెంచివారు ప్రెంచివిప్లవమును తలచుకొని ఉప్పొంగుదురు. రిపబ్లికన్లు అనగా అభివృద్ధినిరోధకులు జోన్ ఆఫ్ ఆర్కును దేవతగా తలచి గర్వపడుచుందురు. ఇవిగాక ఏకత్వమును కలుగజేయునవి సాహిత్యాచారములు, సాంప్రదాయములు, ఆహారము, క్రీడావినోదములు మున్నగునవి. వీనివలన దేశప్రజలకు స్వదేశాభిమానము, స్వజనముపై నభిమానము కలుగుచున్నవి. ఇట్టివైజ్ఞానిక సమత్వము లేనప్పుడు ప్రజాప్రతినిధి ప్రభుత్వవిజయమునకు ఫెడరల్ విధాన మవసరమగుచున్నది. ప్రాంతీయ భేదములున్నగాని ఫెడరల్ విధానము పనికిరాదు. ఐరోపాఖండముయొక్క తూర్పుభాగమున వివిధ జాతులవారు కలసియుండుటచే నెప్పుడో ఒక్క నిరంకుశ ప్రభువు ఆయాజాతులవారిని లొంగచేసిన మరియొక విధమైన ఏకత్వము కలిగించినతప్ప ప్రజాప్రతినిధి ప్రభుత్వము జయప్రదము కాజాలదు.

దేశవ్యవహారములకంటె విదేశములతో సంబంధములు ప్రజల మనముల నెప్పుడు సంచలింపజేయుచుండునో అప్పుడు నిరంకుశ ప్రభుత్వ విధానమునకు ఎక్కువ అవకాశముండును. ప్రజాప్రతినిధి ప్రభుత్వమునకు అవకాశముండదు. అంతర్జాతీయ వ్యవహారములను పరిష్కరించుకొనుటకే ప్రజాప్రతినిధి ప్రభుత్వము తగియున్నది. తాము తమ ఏకత్వమును గ్రహించి యితర దేశములతో డీకొనుటకెప్పుడు సిద్ధపడుచున్నారో అప్పుడు ప్రజాప్రతినిధి ప్రభుత్వము అనవసరముగా కనబడుచున్నది. [ఫ్రెంచి విప్లవసమయమున ఫ్రాన్సు దేశము, వర్సెయిల్సు సంధితరువాత జర్మనీదేశము రష్యావిప్లవములోన రష్యాదేశము ఇట్టి స్థితిలో నుండెను. విదేశములతో స్వతంత్రము అక్కర్లేనే ఈ దేశములయందు ప్రజాప్రతినిధి ప్రభుత్వపద్ధతి నశించి నిరంకుశప్రభువుల అధికారము స్థాపింపబడెను. యుద్ధసమయమున దేశములో ప్రజల ఐకమత్యము హెచ్చుగా నుండుటచేత ఆదేశముయొక్క ఆశయములకు చిహ్నముగా నున్నవాడు నిరంకుశాధికారము పొందగలుగుచున్నాడు. ఓడిపోదుమను భయమేర్పడినప్పుడు ఒక్కనికి ప్రజలు నిరంకుశాధికార మొసంగుటకు మరింత అవకాశముకలదు. యుద్ధము, యుద్ధభయము ప్రస్తుతసమయమున ప్రజాప్రతినిధిప్రభుత్వమునకు ప్రబలమగు ఆటంకములైయున్నవి. అంతఃకలహములు పెట్టుబడిదారులకును, కార్మికులకును, తీవ్రపోరాటము జరుగుచున్నపుడు అయుధబలముచే దేశమును పరిపాలించుట తప్పనిసరియగుచున్నది. ఎట్టి యుద్ధములో సైనము సైనికపరిపాలన మవసరమగుచున్నది. ఇట్టితరగతివా

రీయుద్ధము అనగా పెట్టుబడిదారులకును, కార్మికులకును లేక భూస్వాములకును వ్యవసాయకూలీలకును, దౌర్జన్యసహితమగు సంఘర్షణ యేర్పడినప్పుడు వైజ్ఞానిక సామరస్యము విచ్ఛేదమగుటచే ఆయుధబలముచే పరిపాలనము గావించుట మరింత యవసరమగుచున్నది. రష్యా, ఇటలీ, జర్మనీలయందువలె తరగతివారీయుద్ధము నిరంకుశాధికారమునకు కారణభూతమైనప్పుడు కొంతమంది ప్రముఖులు కలిసి నిరంకుశాధికారవర్గముగా నేర్పడుచుందురు. ఈ కొలదిమందియు ప్రజలకు నితరదేశముల ద్వేషభావమును హెచ్చించి దేశాభిమానముగా వ్యాపారించుకొనుచున్నారు. కావున ప్రభుత్వాధికారమును దయాసమన్వితముగా నొనరించుటకు తరగతివారీయుద్ధము అనగా ధనస్వామి కార్మికయుద్ధము నివృత్తి యోజకములవలెనని చెప్పవలసియున్నది.

ఆర్థిక రాజకీయవిషయములందు అధికారము సార్వజనీనమైనగాని పరిపాలనము దయతో నిర్వహించుట వీలుకాదు. ఒక్క కార్మికుల క్షేమమును దేశించియు, ఒక్క వ్యవసాయకార్మికుల[illegible] ఉద్యమము ప్రారంభించుకొని ఈ సమస్య పరిష్కారమగునని నేను తలపను. ఎందుకనగా, అన్ని దేశములలోను పరిశ్రమలలో పనిచేయు కార్మికులు చాల కొద్దిమంది, చాల గొప్పయుద్ధములేనిది ఈ స్వల్పసంఖ్యాకులు ప్రభుత్వాధికారము సంగ్రహింపజాలనంత బలహీనస్థితిలోనున్నారు. ఇట్టియుద్ధము జరుగునప్పుడు నిరంకుశాధికారవర్గము, తద్వారా విశేషాధికారములుకల పరిపాలకవర్గము తలసూపక తప్పదు. ఆర్థికాధికారమును సమముచేయుటయందు ఆర్థికసంఘర్షణలు ప్రయోజనకారులు కావలసినచో ఆర్థికవిషయమును, రాజకీయపరాజయముగా మార్పునంతటితీవ్రత వానికుండరాదు. మార్క్సుగారి సిద్ధాంతములకై చేయబడుచున్న ప్రచారముకంటె సత్యమగుప్రచారము దీనికవసరమై యుండును. ధనస్వామ్యపద్ధతియందు అధికారము చాలకొద్దిమంది చేతులలోనుండునని ఈ ప్రచారము స్పష్టముచేయవలెను. ధనస్వామ్యపద్ధతియందు పారిశ్రామికులకు యజమానులకు భూస్వాములకు, ధనముగల యితరులకుమాత్రమే అధికారముండునని ఈ ప్రచారము స్పష్టము చేయువో

చాలమంది ఆ ఉద్యమములో చేరవచ్చును. నేటి యుద్ధపద్ధతులలో గొప్ప అంతఃకలహము జరుగుట మన ఆర్థికముగ అధికారముగాని, రాజకీయాధికారముగాని దాక్షిణ్య సమన్వితముకాజాలదు. స్వపరిపాలన వినుర్సన హక్కు.

ఆర్థిక, రాజకీయ సార్వజనాధికారము ఏర్పడినను అధికారము దాక్షిణ్యసమన్విత మగుటకు చేయవలసిన దెక్కువగానుండును. పరిపాలకులకు విసర్జించు అధికారముండవలెను. అధికారులు న్యాయవిరుద్ధముగా సంచరింతురో వారిని తొలగించుటకు అవకాశములుండవలెను. ప్రతికక్షులు ఒండొరులపై సహనభావము చూపుకొనుటవసరము. న్యాయసమ్మతమగు పరిపాలనమునందల ప్రజాబాహుళ్యములో గౌరవ ముండవలెను. సివిల్ పరిపాలనమును తొలగద్రోయబడినదని సేనాధిపతులుకోరిన సైన్యము సేవాధికారుల ను అనుసరింపరాదు. ఇట్టిస్థితి వీలుకానిదికాదు. ఇంగ్లదేశములో గతశ౨౦౦సంవత్సరముండియు, అమెరికాలో గత౧౫౦సంవత్సరముండియు నిట్టిస్థితి యేర్పడియున్నది.

కావున సారాంశమేమనగా, అధికారమును దయతో కూడుకొనినదిగా చేయుట కొన్నిపరిస్థితులలో సాధ్యమగును, ఆపరిస్థితులేవనగా (౧) ఒకప్రభుత్వములో జాతి, మతము, తరగతి వైమనస్యములు తీవ్రముగానుండరాదు. (౨)గొప్పయుద్ధము జరుగునను భయముండరాదు. అవకాశమున్నపుడు ఫెడరల్ ప్రభుత్వ ముండవలెను.

ఈ ఫెడరల్ ప్రభుత్వములో చేరవలసిన జనము గకుండచేయుటకు మాత్రమేగాక ఆక్రమణమునుండి ఆ ప్రభుత్వమును రక్షించుటకుగూడ తగిన ఆయుధబలము ఉండవలెను (౩)ఆర్థిక, రాజకీయాధికారము జనసామాన్యముక్రింద నుండవలెను. అనగా ఆర్థికాధికారమునకు ప్రధానాంగముకలవో అవియన్నియు ప్రజాప్రతినిధులక్రింద యుండవలెను.

ఈ షరతులలో కొన్ని నగసకుసుమములుగా కనబడవచ్చును. కాని ప్రపంచము అతిత్వరగా ముందుకుపోవుచున్నది. మనమనుకొనుదానికంటె త్వరగానే సాధ్యమగావచ్చును. ఈలోపల అధికారము ప్రతిదేశములోను కొంతవరకు దాక్షిణ్యసమన్వితముగా చేయ వీలగును. ఇంగ్లండు, అమెరికాలకంటె స్కాండినేవియాలో అధికారము దయాదాక్షిణ్యములతో చెలాయింపబడుచున్నది. జర్మనీకంటె ఇంగ్లండు, అమెరికాలకంటె స్కాండినేవియాలో అధికారము దయాదాక్షిణ్యములతో చెలాయింపబడుచున్నది. జర్మనీకంటె ఇంగ్లండు, అమెరికాలయందు పరిపాలన దయతో కొనసాగింపబడుచున్నది. యుద్ధభయమేలేనిచో ఈ ఆశయము నెరవేరునని మనము ఆశింపవచ్చును.

దేహమువేరు, ఆత్మవేరు!!

హనుమకొండ స్థానిక ముఖ్య న్యాయవాదులగు, శ్రీ॥ శ్రీ॥ కొలిపాక శ్రీరామరావు గారి శవము గురించి రెండుమారులు "గోలకొండ పత్రిక"లో ప్రశ్నలు బయలుదేరినవి-కాని సమాధానము ప్రకటింపబడలేదు- కారణము తెలిసినదికాదు-ఇందుల ఏమివిశేషముకలదోకాని, నాకు తెలియవచ్చిన యథార్థము ఇందుమూలముగా తెలియజేయుచున్నాడ-

శ్రీ॥ శ్రీ॥వారిశవము రెబ్బవరము కొనిపోయినిదట, వారిమాతయు, సహోదరులు మరికొందరు కలసి శవమును హైద్రాబాదునకుకొనిపోయి పూర్వము శ్రీ॥ శ్రీ॥ వారిజాతకమువారే స్వయముగా పాతిపెట్టించిరట, ఆ స్పాట అప్రక్కనే వీరి ఎవమునుకూడ పాతిపెట్టినారట, అనంతరం రెబ్బవరములో హిందూధర్మప్రకారము కర్మకాండ జరిపినారనువార్తకూడ నిజమేనట- ఇదిఏమిచిత్రము యా. ఏదోఒకదారిపట్టుకొని పోవలయునుకాని, అటుకానిఇటుగానీ ఈమన్యమునకర్మఏమయా"అని కొందరినిప్రశ్నించితే ఇట్లు ప్రత్యుత్తరములులభించినవి-

శ్రీ॥ శ్రీ॥వారు తమజీవితములో నమాజు చేయుచుండెడివారు మరియు బొట్టుజందెముకూడకలరు పైగా, శ్రాద్ధవిధులనుకూడ నెరవేర్చుచుండెడివారు-కాబట్టి వారిఉభయమతస్వీకార క్రమమున, నమాజుచేసినదేహముమునకు అదేసంబంధకర్మ ఆత్మకు ఈసంబంధకర్మ-"

ఇంతటితో ప్రశ్నలు ముగియునుకాబోలు-

ఇట్లు
(ఒకరు)

రాకపోకలు

హైదరాబాదు(దక్కన్), తిరుగాణి పండిత గోవిందరావు నానల్ గారును, స్వామి రామానందతీర్థగారును నాందేడునుండి తిరుగా ౨౦వ తేది హైదరాబాదుకు వచ్చినారు

గుల్బర్గా ఆర్యసమాజ వార్షికోత్సవమునకై పోయియుండిరి పండిత వినాయకరావు గారును పండిత నరేంద్రజీగారును తిరుగా ౨౦వ తేది హైదరాబాదునగరమునకు వచ్చినారు

శ్రీ శ్రీ శ్రీ మదనగోపాలస్వామి బ్రహ్మోత్సవము

(విలేఖరి) నాట్రపోలు, తిరుగాణి

ఇక్కడి మదనగోపాలస్వామి బ్రహ్మోత్సవము మామూలుప్రకారము వర్తమానవత్సర వైశాఖశు॥ ౫మి మంగళవారము నుండి ప్రారంభము య్యెను- వైశాఖబహుళపరకు ఉత్సవమువిశేషముగా జరుగును ఈసంవత్సరము శ్రీశ్రీరాజావారు శ్రీమద్రాజకుటుంబమువారును స్వయముగ దయచేసి యుత్సవమును సాంగోపాంగముగా నెరవేర్చుట విశేషము-

---

అతివృష్టిచే దేవరకొండ నష్టములు

హైద్రాబాదు (దక్కన్) తిరుగాణి ప్రభుత్వప్రకటనశాఖనుండి ఈక్రింది ప్రకటన వచ్చినది-

ఈతిరు గతవతేదిఉదయము దేవరకొండలో రెండుగంటల వర్షముపడినది-పమ్మట గినమంతయు రెండుగంటలకుపైగా వర్షముపడినది-ఈ అసాధారణవృష్టివలన [illegible] యిండ్లకు నష్టము ఆపాదించినది [illegible] యిండ్లు నేలమట్టమయినవి ఇట్లు నానావిధముల నష్టముకలిగినది అక్కడిప్రజలుమరొక మంచిచోట యిండ్లు తమకుఏర్పాటుచేయుగలగుటలకు నక్షాకావలయునని ప్రభుత్వము వారికి దరఖాస్తులంపుకొనిరి రెండవదినము లోకలు ఫండు స్పెషల్ యింజనీయరుగారు కొనుస్లానికగు అధికారిగారు దేవరకొండకుపోయి, అక్కడి ప్రభుత్వోద్యోగులతోను క్షామనివారణకమిటీ కార్యదర్శిగారితోను అక్కడిస్థితులను పర్యవేక్షణచేసిరి క్రొత్తయిండ్లనిర్మాణమునకై భూపరీక్షచేసిరి- అక్కడ సహాయకమిటీయేర్పాటుచేసిరి- దరిద్రప్రజలసహాయమునకై రు ౧౦౦౦లు మంజూరి చేయబడినవి-

---

గోలకొండపత్రిక

విక్రమనామసంవత్సర వైశాఖ బ౹౹ ౯
గురువారము

నిజాంరాష్ట్ర పద్మశాలిమహాసభ

నిజాంరాష్ట్ర పద్మశాలీయులు సంఘటిత మార్గమున అభ్యున్నతి సాధించుటకు ఉద్యమించి ప్రథమనిజాంరాష్ట్ర పద్మశాలి మహాసభను జరుపుట సంతోషకరమైన సంగతి. ఈమహాసభ ఈ నెల ౧౪ వ, ౧౫ వ తారీఖులలో జగిత్యాలలో వైద్యాను వైద్యహకీం వనమాల నారాయణదాసుగారి అధ్యక్షతన చాల జయప్రదముగ జరిగినది. ఈ మహాసభను సమావేశ పరచుటకై కృషిచేసిన ముఖ్యులలో హకీం జనార్దనస్వామి గారు ప్రశంసాపాత్రులు.

ఈరాష్ట్రమందు పద్మశాలీయుల సంఖ్య [illegible] అనగా మొత్తము జనసంఖ్యలో ప్రతిశతి ముగ్గురున్నారు. పద్మశాలీయులు [illegible] ముల్లుగడ్డల పరిశ్రమలో యంత్రములు ప్రవేశించుటకు పూర్వము పద్మశాలీయులు విశేషముగా చేనేతవృత్తి నవలంబించుచుండి యుండవచ్చునుగాని మిల్లుగుడ్డల పోటీ విజృంభించిన తర్వాత చేనేతవృత్తి నానాటికి [illegible]చుండుటచే, ఇప్పుడు పద్మశాలీయులలో నానావృత్తులవారలు ఉన్నారు. నేతపరిశ్రమకు [illegible] టచే, ఈవృత్తి గిట్టుబాటుకాని అనేకులు పద్మశాలీయులు రాష్ట్రాంతరములకు పోవలసి వచ్చుచున్నది. ఈ విధముగా బెజవాడవైపు కొందరు, షోలాపూరువైపు కొందరు, కర్నూలువైపు కొందరు రాజ్యాంతరము నాశ్రయించినారు. ఉన్న వారిలోకూడ పలువురు ఇతరవృత్తుల నవలంబించవలసి వచ్చుటవల్ల రాష్ట్రములో చేనేత మగ్గములసంఖ్య [illegible] నుండి [illegible] నెకు ప్రతిశతి నంతున తగ్గినది. సంపాదక [illegible] ప్రతి [illegible] పద్మశాలీయులలో ౭౧౧ మంది చేనేతవృత్తియు, ౩౬ మంది వ్యవసాయకులును, ౩౯ మంది వ్యవసాయ కూలీలును, ౨౮ మంది నౌకరీవృత్తియు, ౬ మంది కార్మికులును, ౧౭౩ మంది ఇతరులును అయి ఉన్నారు. [illegible] ఖద్దరు [illegible] చేనేత పరిశ్రమ మనదే వృద్ధిగానున్నది.

చేనేత పరిశ్రమ మిల్లుల నేత పరిశ్రమ [illegible] వచ్చియున్నది. అందుచే ఇప్పుడావృత్తి నంటిపెట్టుకొనియుండు పద్మశాలీయుల స్థితియు [illegible] యున్నది. అనేక సంఘాల [illegible] స్థితి [illegible] చేనేతవృత్తి ప్రకాశము నకై చేయవలసిన కృషి నంతయు చేయు [illegible] చేనేతవస్త్రములకు [illegible] చేనేతవస్త్రముల యందు [illegible] వ్యాపింపజేయుటకై కృషి అవసరమైనది. [illegible] జాతి, మత, భాషలయందున ప్రభుత్వమును [illegible] స్విట్జర్లాండుదేశములో కలదు [illegible] తవస్త్రములనే వాడునట్లుచేసి మార్గదర్శకులు కావచ్చును. ఈ అంశమునే జగిత్యాలలో మహాసభవారు ౧౧ వ తీర్మానములో చెప్పినారు. చేనేతపరిశ్రమయందలి ప్రధానలక్షణమగు చేనేత లక్షణములను [illegible] చి, చిన్న చిన్న ఆధునికములైన సౌకర్యములను అవలంబించి పరిశ్రమను సంస్కరించుటచేతను ఈవృత్తిని లాభకరముగ చేయవచ్చును. ఈ విషయములో మన ప్రభుత్వపారిశ్రామిక శాఖవారు కృషిచేయుచునే యున్నారు. జగిత్యాలమహాసభవారు ఈవిషయమునగూడ తీర్మానముచేసినారు. రాష్ట్రములోని నేతమిల్లుల లో కూడ పద్మశాలీయులకు మొదట ఉద్యోగము లివ్వవలెనని ప్రభుత్వమువారిని కోరు తీర్మానము నొకదానిని మహాసభవారు ఆమోదించినారు. ఇవి ప్రభుత్వమువారు ఆదరించదగిన తీర్మానము.

కేవలము పద్మశాలీయ కులపు అంతరంగిక ఆచారవ్యవహార విషయములను గూర్చిన తీర్మానములను వదలి, మరికొన్ని వారల కష్టనిష్ఠురములను గురించిన తీర్మానములు గమనించదగియున్నవి. గ్రామాలలో ఈ కులపువారల నుండి ఇంకను ప్రతిఫలం లేని వెట్టిగొనబడుచున్నట్లును, అక్కడక్కడ జాగీర్లలోను, ముఠాలలోను ముగ్గుపన్ను పనూలు చేయబడుచున్నట్లును మొఱలు వచ్చుచునేయున్నవి. వెట్టిచాకిరియు, ముగ్గుపన్నును ప్రభువుగారిచే నిషేధింపబడి ఎంతోకాలము గడచినతర్వాత ఇప్పుడుకూడ వాటినిగూర్చిన [illegible] లువినబడుచుండుట సంతాపకరమగు విషయము. ఈవిషయమున తగు న్యాయము పొందునంతవరకు పద్మశాలి మహాసభవారు కృషిచేయుట ముఖ్యావసరము. మన ఆంధ్రమహాసభ వారుకూడ ఈవిషయములో ఇదివరలో తీర్మానములు చేసియున్నారు అందువలన ఈ విషయములో పద్మశాలి మహాసభవారికి ఆంధ్రమహాసభవారి బలముకూడ తోడై యుండగలదు. కష్టము ఎక్కువగా చేయవలసివని అన్యాయమునకు నిదర్శనమగు ప్రతి అంశమును ప్రభుత్వము వారి దృష్టికి దెచ్చి న్యాయము పడయుటకు [illegible] యత్నముచేయుగల వ్యవస్థ నెలకొనియున్నది.

రాష్ట్రములలో [illegible] తర్వాత [illegible] కష్టనిష్ఠురము [illegible] [illegible] కృషిచేయుట చాలముఖ్యము. [illegible] మహాసభవారు ఈ విషయములో [illegible] తీర్మానములను గావించినారు. ఒకట ప్రథమమ, ఉన్నతపాఠశాలలలో పద్మశాలీయులకు ధర్మముగా [illegible] వసతి ఏర్పాటులు గావించవలెనని కోరినది. ఒక్కొకటి జిల్లాలలో పద్మశాలీయులు సంఘములుగా ఏర్పడి విద్యార్థి [illegible] తోడ్పడవలెనని కోరుచున్నది. తీర్మానమును సరిగా అమలుపరచుచో పద్మశాలీయుల కష్టములను ఆటంకములను తొలగించుటకును, భావ్యభివృద్ధికిని మహాసభవారు మంచి పునాదివేసిన వారగుదురు.

ప్రకటించబడని వ్రాతలు

ఈక్రింది వ్రాతలు ప్రకటించజాలమందుకు విచారపడుచున్నాము:—

(౧) అత్రాఫ్ బల్దాజిల్లాలోని రంగాపురంలో మంగలిమంత్రసాని అవివేక పర్యనుగురించిన ఒక వార్త (వార్త పంపినవారి సంతకము విలాసము తెలుపబడలేదు)

(౨) కామారెడ్డినుంచి నిజామాసాగరువచ్చే సర్విసుబస్సు నెం. [illegible] గలదానిలోనుండి ఈ.తీరు నెల ౧౨వతేదిన దుర్రపాడుగేటువద్ద దిగిన ఇద్దరు పాసెంజర్ల టిక్కట్టులవిషయమైన ఆరోపణలేఖలోని (వ్రాత సరిగా బోధపడుటలేదు)

౩ మహబూబునగరువద్ద పాలకొండలో ఇద్దరు స్త్రీలహత్య, మహబూబునగర్ జిల్లాలోని మనికొండలో చౌకీదారుని చంపుట.

౪ వస్నూరు పర్వేశముఖుగారి జవానులనుగూర్చిన ఆరోపణలు (ఈవార్త పంపినవారి పరిచయము మాకులేదు. ఈవిలేఖరుని ఆరోపణలను రుజువుచేయుటకు నలుగురైదుగురి సాక్ష్యములు అవసరములు.)

౫. జమలాపురము వేలుగోపాలంగారిని గూర్చిన ఆరోపణలు

౬. అత్రాఫ్ బల్దాజిల్లా షర్కీ తాలూకాలోని చినతూండ్ల గ్రామస్థులకష్టములు (ఇందులో జాగీర్దారుగారి అధికారులనుగూర్చిన ఆరోపణలను ఋజువపరచుటకు తగిన నమ్మకమైన సాక్ష్యము మాకు పంపవలెను)

౭. సింగాపురరథోత్సవము (దీనినిగురించి నిజమైనవార్త మా స్వకీయ విలేఖకులవారే పంపినారు.

౮. ఇల్లికట్టు నరసింహాచార్యులవారిపద్యములు (పద్యాలు ప్రకటింపుటలేదు

౯. అమ్మ(పాకాపర్తి) గారిచ్చిన నోటీసు (దీనిని అప్పీల్యయిజాకోర్టువారిచ్చి ప్రకటింపకపోవలెను. లేనిచో ప్రకటించము)

౧౦ "శ్రద్ధాసక్తి నిద్రపోవుచున్నది" అను శెంపటివిలేఖకుని వ్రాత (ఇదినిస్సారము)

మహబూబునగరుకు బహద్దర్ యార్ జంగ్ గారి ప్రయాణము

హైదరాబాదు మే ౨౭

న. బహద్దర్యార్జంగ్ గారు ముస్లింప్రచారకులతో మహబూబునగరమునకుపోయిరి. అక్కడ జరుగు యునైటెడ్ ముసల్మానుమహాసభలో పాల్గొనగలరు. అక్కడ ముసల్మానుసభకు అధ్యక్షులు ఫజ్లుల్ హుసేనుగారు కాగలరు. మహబూబునగరమున ఈమహాసభను న. బహద్దర్యారుజంగుగారు ప్రారంభించగలరు,

వనపర్తిరోడ్డు కొల్లాపురం బస్సు అసౌకర్యములు

వనపర్తి రోడ్డు రైల్వేస్టేషనునుండి జటప్రోలు సంస్థానపు రాజధానియగు కొల్లాపురమువరకు ఒక ౧౪ సీటరు చిన్నబస్సుపోవును. ఈబస్సు వనపర్తి రోడ్డునుంచి ప్రతిదినమును మధ్యాహ్నము ౨ఘంటలకు బయలుదేరి వనపర్తికివచ్చి, సుమారు ఒకటిన్నర ఘంటకాలమచట విశ్రాంతిగైకొని మెల్లగా బయలుదేరి రాత్రి రెండుఘంటలకో ఎప్పుడో స్థానమగు కొల్లాపురము చేరుకొనును. తిరిగి తెల్లవారి ౭–౫ ఘంటల మధ్యకాలములో కొల్లాపురమునుండి బయలుదేరిపడునొకండుగం. అట్టురైల్వేస్టేషను చేరుకొనును, పేరునకుమాత్రం దీనికి కొల్లాపురముబస్సు అనికలదు, కాని కొల్లాపురస్థానిక, తదితర సంస్థానప్రజలకుమాత్ర మేలాటి సౌకర్యములేదు. బస్సు చిన్నది జనము విశేషము. పేరునకు ౧౪మందికూర్చోను బస్సుకాని జనము మాత్రము ముప్పదికిపైగా పయనముసాగింతురు. ఈప్రకారమువల్ల స్వల్పకాలమునకై జగడములు ప్రారంభమై యుక్కిరిబిక్కిరియై అనేకములగు బాధలకవకాశము కలుగుచున్నది. రెండుపర్యాయములుతిరుగను పెద్దబస్సైనను లేదు. రెక్కలం మొదలగుప్రాంతములనుండి కొల్లాపురం రాజధానియగుటచే, నచటనే అన్నికచేరీలుండుటచే, జనులకు పోవలసినపనులుండిన నొకనాటిపనికై తొలనాటిరాత్రి బస్సన ప్రయాణమై మరునాడు పనిముగించుకొని మూడవనాడు తెల్లవారి బయలుదేరవలెను! ఒకఘంటపనికైనను నొకనాటి పనికైనను మూడుకోజులపని పాడుచేసుకొనవలయును. ఉదయమే కొల్లాపురమువైపు పయనించి సాయంత్రము తిరిగివచ్చెడి సౌకర్యములేదు. బస్సుల అసౌకర్యమునుగూర్చి తగు యేర్పాటులను త్వరలో గావించుట కిందుమూలకముగా రైల్వేబస్సు అధికారులను కోరుచున్నాము.

(ఒక విలేఖరి)

బిదరు అల్లరుల అభియోగము

బిదరు మే ౨౪

బిదరు మునిసిఫ్ గారు బిర్జుపాల్, మాణిక్యం బ విరల్దాసు ముగ్గురు నిందితులపైని అభియోగమును భాయపప్పుచు సెషనుకుపంపిరి

౨౬ మార్చి ౧౯౪౦నాడు ఉదయము బిర్జుపాల్ మాణిక్యరావు మరియు మహమ్మదుసాలారు అను బండితోలువారలమధ్య కలహములరేగెననియు, ఆనాడే మధ్యాహ్నము బిర్జుపాల్ మాణిక్యరావు మహమ్మదు సాలారుఅమధ్య మరల కలహములు చెలరేగి బిర్జుపాలు మాణిక్యరావుకద్దినుండి తుపాకిలాగుకొని మహమ్మదుసాలారుపైన రెండుగోలీలు ప్రేల్చెననియు బిర్జుపాలు అప్పుడే పారిపోయి విర్థల్దాసుఅను మామవాడివద్ద దాగియుండెననియు, తరువాత పట్టుబడెననియు అభియోగమునుగూర్చి నివేదించబడిన విషయములు.

నలుగురు మహమ్మదీయులు ఒక హిందువశీలును చంపియుండిరని అవల్గరిమైనను, అభియోగము తేలిపడి. దానినికూడ మున్సిపుగారు బాయపరచి సెషనుకు పంపిరి.

హైదరాబాదు బజారు ధరలు

తేది ౨౪-౫-౪౦ఫ.

పల్లా ౧కి ౧౨౦ సేర్లుకూరకము.

గరంల్లి కాలీల.

బియ్యము	పల్లా ౧కి ధర		
	రూ	అ	పై
కిచిడీసాంబన్న	౨౧	నుండి	
	౨౨	౭	వరకు
వంటన్న	౨౨	౭	౦
ఢిల్లీభోగాలు	౨౦	౦	౦
రాంసాగర్లు	౧౬	౧౨	౦
నాసక్రాం	౨౧	౦	౦
అర్కాటి	౧౯	౭	౦
కోన్నామణి	౧౪	౧౨	౦
బుడుములు	౧౬	౦	౦
జీరాకరి	౧౬	౪	౦
గోధుమలు			
బన్సీ	౧౭	౦	౦
అమృ—రీ	౧౬	౪	౦
పోటీయా	౧౫	౧౨	౦
ఎర్రగోధుమలు	౧౪	౧౨	౦
జొన్నలు			
తెల్లజొన్నలు	౧౦	౧౨	౦
పచ్చజొన్నలు	౯	౭	౦
మడికట్టుజొన్నలు	౯	౦	౦
సెనగలు	౧౬	౧౪	౦
కందులు	౧౦-౭-౦	నుండి	
	౧౨-౧౨-౦	వరకు	
మినుములు	౧౫	౧౨	౦
అలసలు	౧౨	౧౨	౦
సజ్జలు	౧౦	౭	౦
కుసుములు	౭	౪	౦
పప్పు			
సెనగపప్పు	౧౬	౧౨	౦
కంది ,,	౧౫	౭	౦
సిరిసెనగ ,,	౨౬	౦	౦
అలసె ,,	౧౫	౦	౦
మినుప ,,	౨౪	౭	౦
పెసర ,,	౨౨	మొదలు	
	౨౪	వరకు	
బెల్లము	౧౨	౧౨	౦
ఉప్పు	౧౬	౦	౦
ఉల్లిగడ్డ	౩	౦	౦
మిరపపండు	౨౫ నుండి ౩౦ వరకు		
చక్కెర మణుగు (౪౦ సే)			
జావా ,, ,,	౧౫	౧౦	౦
బొంబాయి ,, ,,	౧౫	౬	౦
మద్రాసు ,, ,,	౧౫	౪	౦
నిజామాబాదు ,, ,,	౧౫	౪	౦
ఎర్రచక్కెర ,,(౧౨ సే)	౩	౭	౦
ద్రాక్షచక్కెర,(౪౦ సే)	౧౫	౭	౦
ఎల్లిగడ్డ (౧౨ సే)	౨	౧౦	౦
అల్లం ,, ,,	౨	౧౨	౦
మణుగు ౧౨ సే			
కొబ్బెరనూనె	౪	౧౨	౦
కుసుమనూనె ,,	౩	౧౪	౦
నువ్వులనూనె ,,	౩	౧౨	౦
వేరుసెనగనూనె ,,	౩	౭	౦
పుంటినూనె ,,			
కిరోసిన్ (గ్యాస్),, డబ్బా ౧కి			
తెల్లది ,,	౪	౬	౦
పచ్చది ,,	౩	౯	౦
నెయ్యి మణుగు ౪౦ సే			
బిదరునెయ్యి ,, ,,	౪౫	౦	౦
తెలంగాణా ,, ,,	౪౦	౦	౦
వనస్పతి డబ్బా ౧కి	౧౧	౨	౦
బంగారు తు ౧కి	౫౫	౭	౦
వెండి ౧౦౦ తు	౬౩	౭	౦
తు ౧కి	౦	౧౦	౯
[illegible] ౧ కి కట్లాయ [illegible]	౨౭	౪	౦
నూరకం			
హాలికకట్లు	౧౫	౧౧	౦
పల్లాయిమ పోటీలు	౧౫	౯	౦
అమ దాలు ఒక్కో	౧౩	౦	౦
వేరుసెనగ			
ముక్కలు మణుగు	౧౨	౭	౦
పప్పు పల్లాకి	౧౬	౦	౦

గమనిక:—

౧. ధరలు పైనెలంతవరకు సరియైనవిగా తెలుపుచుందుము. అయినను ఏమైనపొరపాటుండిన దానికి పత్రికవారు బాధ్యులు కాజాలరు.

౨. నగరాలలో జిలాలలో వ్యాపారపు పేటలలోని గొప్ప వర్తకులు తమదుకాణముల ప్రకటనలు మా పత్రికలో వేసికొనిన వారి వ్యాపారానికి మంచి ప్రచారము కలుగును.

తుపానుచే నష్టపడిన గ్రామాల దుస్థితి

నల్లగొండజిల్లా మిర్యాలగూడెం తాలూకాలోచేరిన చల్మారెడ్డిగూడెం, కొట్టాల, నూరేపల్లి, రాజవరము గ్రామములు ఆపాల్యానదిగట్టున ఉన్నవి. ఈగ్రామాలలో చ౧౫తీరుసాయంత్రము నాల్గుగంటలనుండి వర్షము పెనుగాలితోకూడుకొని చ౧౬తీరుసాయంత్రము ఆరుగంటలవరకు ఏకధారగావర్షించుచుండెను చ ౧౬తీరుపగలు ౧౨ గంటలనుండి నది ఉప్పొంగుచుండెను దానిని కనిపెట్టుకొని ఆగ్రామములకాపురస్థులు జాగ్రత్త పడుచుండిరి కాని దైవకృపతప్పి పెద్దనీటితెప్ప ఒకసారివచ్చెను దానివల్ల చల్మారెడ్డిగూడెం సగంగ్రామము నదిలో కలసిపోయినది. కొట్టాల అనేగ్రామము పూర్తిగానశించినది. ఈగ్రామము పూర్వము పదిసంవత్సరములక్రిందకూడ ఇదే నదివల్ల కొంతనష్టపడియుండెను. అప్పుడు ఆగ్రామకాపురస్థులు గ్రామమునుమార్చి కట్టనలంచి గ్రామాధ్యక్షులనువిచారించిరి. కాని, గ్రామనిర్మాణమునకు కేరేచోటుఅజ్ఞయివ్వకపోయిరి సర్కారువారికూడ శ్రద్ధగల్పించకపోయిరి ఈగ్రామములోఉండువారలు అందరుకూడ విద్యరాని సేద్యకాండ్రు అకారణముచే వారిలబాధ తెల్పుకొనజాలకపోయిరి, దానిఫలితముసేను అనుభవించక తప్పినదికాదు

నేటిపరిస్థితిఏమన, కట్టుటకుబట్టలులేక తిండికి ధాన్యములేక ఉపవాసములచే ఇబ్బందిపడుచున్నారు కొన్నిపశువులుకూడ చచ్చినవి. ఆకారణముచే వ్యవసాయములు ముందు మా కలసినదే వ్యవసాయపుపనిముట్లు అన్నీ కొట్టుకపోయినవి పాండ్లవాండ్లఇండ్లు ఉన్నప్రదేశము గుర్తుపట్టుట కూడ కష్టతరముగాయున్నది, పశువులకు మేతలేదు. కాబట్టి మనవిఏమన సర్కారు అడవినుండి కట్టెతెమ్ముకొనుటకున్న తర్జుమన గ్రామనిర్మాణము చేసికొనుటకును సర్కారువారిక తెల్పి మా కష్టములు తీర్పగలరని మావిజ్ఞాపన

నూరేపల్లిగ్రామమునకు ఏటిఆధారము కాల్వక్రింద మాగాణభూములువున్నవి ఇట్టి భూముల నుండియే ఈగ్రామకాపురస్థులజీవనము ప్రస్తుతము పొంగుటచే కాల్వమొత్తము చెడ్డది కాల్వ ఏప్రదేశములో ఉన్నదికూడ గుర్తుపట్టుట దుస్తరముగావున్నది. మాగాణిభూములుఅన్నీ గుంతలు కొట్టి పెద్దపెద్ద రాళ్ళు తేలి సేద్యము చేయుటకు యోగ్యము లేకుండఅయినవి. గ్రామములో కొద్ది భాగము అనగా, అయిదు ఆరు ఇండ్లుమాత్రము ఏటినీరువల్లకూలి భూమిమట్టము అయినవి నూరేపల్లికి కావలసిన విషయములు ఏమన, కాల్వను త్వరగా బాగుచేయించుట, మరియు భూములు బాగుచేయుటకు రైతులకు కావలసిన సహాయము చేయుట ముఖ్యముగా, అప్పాషివారు ఈసంవత్సరమే కాల్వమరమ్మతుచేయుకున్న ఆగ్రామము వారిఘోష దైవమునకు తెలుసును ఈకాల్వమరమ్మతుకొరకు కొంతఅయి, బరావర్దు నిజాపతు కుపోయి దాదాపు నాల్గుసంవత్సరములు అయినవి, రైతులు ప్రతిసంవత్సరము కాల్వనుబాగుచేసుకొనుట కష్టముగాయుండెను. అందులో సంపూర్ణముగా ఏటిలో కలసినదానిని బాగుచేయడము దుర్లభము. ఈవిషయము సర్కారువారికి తెల్పగలరు

రాజవరముగ్రామములో రెండుచెర్లు ఏటికాల్వఆధారముగవున్నవి ఇందులోఒకటితెగి, దాదాపు యేడుయెనిమిదిసంవత్సరములు అయినది- గతసంవత్సరము కరువుబాధచేఇబ్బందిపడుచున్న రైతులచూచి సర్కార్ వారు క్షామకార్యము యేర్పాటుగావించిరి-గుత్తేదారుగారు కాల్వమరమ్మతు చేయవలసియుంటదని గతసంవత్సరము నేసంగిపైర్లు నాటినతమపరి కాల్వత్రెంపిరి-ఆకారణముచే వీరులకు పైర్లుఎండిపోయినవి- అదిపోం ముటకూడ సమయమునకు పరించి చెయ్యలక, నీరు రానికారణముచే సేద్యము కాక ఉండెను- పెట పైర్లుకూడ ఫలించక ఎండిపోయినవి- ఈసంవత్సరమైనను కాల్వమరమ్మతుపూర్తిఅయి ఫలి ... కని ప్రాణములువిగబట్టుకొనియుంటిమి- అందు ... మరమ్మతుఅయిన చెర్వుకూడ ... ఉన్న చెర్వుకూడ నిలిచెలంబాజలేదు- దాని కట్ట పరిస్థితికూడ చాల జబ్బుగాయున్నది- ఈవిషయము అప్పుడప్పుడువచ్చే మాల్. అప్పాషి హాజరు కుచూపించితిమి- కాని యెవరుకూడ శ్రద్ధ తీసుకున్నవారుకారు- అందరుకూడ కేరకంపములుచేయుచు వెదలినవారే- ఇపుడు విజ్ఞాపనయేమన, మరమ్మతుపూర్తి కావలెను- పైన మానివేసిన విషయములు తాము శ్రద్ధవెంబడి మాపైపునుండి సర్కారువారికి తెల్పగలరు-

ఇట్లు

రామనాథంచౌదరి

నవమ ఆర్యసమాజ వార్షికోత్సవము

(ఒకవిలేఖరి) నల్లగొండ, తీరు ౧౭

సైవార్షికోత్సవము ౧౩౪౯ ఫ తీరు ౧౫ వ ౧౬వ ౧౭వ తేదిలలో ఆర్యసమాజభవనమున జయప్రదముగా జరుపబడెను. సమాజభవనము చక్కగా అలంకరింపబడెను ౧౧ తీరు గురువారంసాయంత్రము శ్రీబన్సీలాలువ్యాస్, కర్మవీర్జి గారలే తెంచిరి. ౧౫తీరు శుక్రవారం ఉదయం ౧౦ గంటలకు శ్రీరాజగురు ధురేంద్రజీ, గంగాప్రసాదు, యం.ఏ గారలు విచ్చేంచిరి స్థానిక ప్రముఖులు తదితరులు వ్యాంయుమేకిములతో వారికి స్వాగతమొసర్చిరి అదేరోజుసాయంత్రము ౬ గంటలకు శ్రీవినాయకరావు విద్యాలంకారు, వరేంద్రజీ గారలు చేంచిరి

౧౫తీరు శుక్రవారముసాయంత్రము ౭గంటలకు సమాజభవనమున ఓంపతాకఅభివందనము వైభవముగాజరుపబడెను దీనిని స్థానికప్రముఖులగు శ్రీచందూలాల్ సేటుగారు జరిపిరి అతర్వాత సభప్రారంభింపబడెను, ప్రథమమున శ్రీబన్సీలాలువ్యాస్, కర్మవీరజీగారలు భజనలద్వారా వైదికధర్మప్రబోధముసల్పిరి అతర్వాత శ్రీగంగాప్రసాదు, రాజగురుగారలు వైదిక ధర్మమునుగురించి ఉపన్యసించిరి-రాత్రి౧౧గంటలకుసభముగింపబడెను

౧౬తీరు శనివారం ఉదయం ౭ గంటలకు హవనము జరుపబడెను అతర్వాత శ్రీ బన్సీలాలు, కర్మవీరజీగారల భజనలద్వారా ధర్మప్రబోధములు కావింపబడెను,

సాయంత్రము ౫ గంటలకు స్థానిక ప్రముఖులైన యం. నారాయణరెడ్డి వకీలుగారి అధ్యక్షత క్రింద సభ సమావేశమయ్యెను నల్లగొండప్రజల పక్షమున శ్రీ రాజగురు, వినాయకరావు, విద్యాలంకారు, వరేంద్రజీ ... లకు సన్మానపత్రము ... ంపబడెను అతర్వాత వైదికధర్మముల గురించి వారు ఉపన్యసించిరి ... అర్యగురుకులములో విద్యనభ్యసించు ఆంధ్ర విద్యార్థులగు శ్రీ కాశిరవాయి మాణిక్యశాస్త్రి, రామమూర్తి గారలు తెలుగుభాషలో ... గాఉపన్యసించిరి

౧౭ తీరు ఆదివారం ఉదయం యథాప్రకారంగా హవనము జరుపబడెను శ్రీ రాజగురుగారిచే స్థానిక విద్యార్థులగు శ్రీ దేవిరెడ్డి, లక్ష్మయ్య, లక్ష్మీనారాయణగారల యజ్ఞోపవీతధారణ వైదికసిద్ధాంతము ననుసరించి కావింపబడెను తర్వాత శ్రీ బన్సీలాలువ్యాస్ గారిచే భజన కావింపబడెను తర్వాత శ్రీ రాజగురుగారు సంగ్యాటంఘనము దాని ఆవశ్యకతనుగురించి చక్కగా ఉపన్యసించిరి సాయంత్రం ఎనిమి శ్రీ గంగాప్రసాదు, రాజగురుగారల ఉపన్యాసములు జరుగుచుండగా ఎవ్వరోకొందరు మూండగీండ్రు సభ పెండాలుపై రాళ్లు రువ్విరి పోలీసు రక్షకశాఖ వారు తగిన శ్రద్ధతో ఏవిధము కలుగకుండ యేర్పాటు చేసిరి రాత్రి ౧౦గంటలకు సభ జయప్రదముగా ముగింపబడెను

ఈ ఆర్యసమాజ నవమవార్షికోత్సవము చాల జయప్రదంగా జరుపబడుటకు స్థానికప్రముఖులగు న్యాయవాదులు స్థానిక ప్రచారకులగు శ్రీ ధర్మదేవ్ గారు, లక్ష్మీకాంతరావు వకీలు (మంత్రి) గారలు సైవార్షికోత్సవము జయప్రదంగా జరుపుటకు తగిన శ్రద్ధ ఉత్సాహము చూపి స్థానిక రక్షకశాఖవారు కడుశ్రద్ధతో ఎట్టి ఆటంకములు లేకుండా సభజయప్రదంగా జరుగుట కెంతయో సహాయపడినందులకు కృతజ్ఞతను సూచింతురు

గొప్ప వర్షము

ఇచ్చట చ ౧౫ తీరు మధ్యాహ్నము ౩ ౧౦ టలనుండి చ ౧౬ తీరు సాయంత్రము ౪ గంటలవరకు ఏకధారగా ౨౦ ఇంచుల వర్షము కురిసినది గ్రామములలో చాలా గృహములు కూలిపోయి అపారనష్టము కలిగినది, దేవరకొండ నల్లకొండ తాలూకాలలో అనేక చెరువులు తెగిపోయినట్లు వార్తలు వచ్చుచున్నవి.

విశ్రాంతితీర్మానము

(స్వవి) ఖమ్మం, తీరు ౧౯

౧౭ వ తేదిన ... మహారాజా కిషన్ ప్రసాదుగారి దివానాము తోజాన శ్రీ పండిత ... అధ్యక్షతక్రింద మానమవాలయములో సభసమావేశమైనది ఈదినము ... సహాయములు విచారము తెల్పుటకు తము తమ కొట్లనుమూసిరి సాయంత్రము ౬గంటలకు సభసమావేశమాయెను. చాలామంది సభకు దయచేసిరి ఈనిర్యాణము యొక్క విచారము యింకొక మహాశయుడు కనుపడువరకును ఉండగలదను తీర్మానము చేయబడెను.

మహారాజా గారికి ఆత్మశాంతి చెంది వైకుంఠమునకు వెళ్లుటకును వారికుటుంబమునకు ఆయురారోగ్య ఐశ్వర్యములను మనోధైర్యములను ఇచ్చుటకును భగవంతుని ప్రార్థించుచు సభముగిసినది

ఓ.ఘ.వ. నైజాంస్టేటురైల్వే

నోటీసు

1 జూన్ 1910 శనివారము మొదలుకొని 29 అప్ ప్యాసింజరుబండి రాకపోకలలో యీక్రిందిమార్పు జరుగును.

ప్రస్తుత రాకపోకలు గం. ని.	స్టేషను	మార్పుపొందిన కాలములు గం. ని.
రాక 8-10 / పోక 8-25	మేడ్చల్	రాక 8-10 / పోక 8-36
రాక 8-32 / పోక 8-36	గౌడవెల్లి	రాక 8-43 / పోక 8-48
రాక 8-50 / పోక 9-05	బొలారం	రాక 9-02 / పోక 9-05

నిజాం రాష్ట్ర పద్మశాలి మహాసభ

ఆమోదించిన తీర్మానములు

౧౩౪౯ ఫ తీరుగ ౧౫వ తేదులకు జరిగిన ఆదివారముల జగిత్యాలలో జరిగిన నిజాం రాష్ట్రపద్మశాలిమహాసభలో ఈ క్రింది తీర్మానములు ఆమోదింపబడినవి

(౧) హీ శే॥ మహారాజబహద్దరు సర్ కిషన్ ప్రసాదుగారి మరణమునకు చింతించుచు వారి కుటుంబమువారికి సానుభూతి జూపుచున్నారు.

(౨) సుఖున శ్రీ శ్రీ, నిజాంప్రభువర్యులకును, వారి సంతానమునకును ఆయురారోగ్యములు ప్రసాదింప యీశ్వరుని ప్రార్థించుచున్నారు

ప్రభుత్వమువారి దివ్యసముఖమునకు నైజాం లోగల పద్మశాలీయులకిచ్చు యిబ్బందులు గురించి ౧౩౪౯-౫౦ సెప్టెంబరు నెల హైద్రాబాదులో జరిగిన మహాసభద్వారా నివేదించుకొనబడి యుండెను. అయిబ్బందులనుండి ప్రభుత్వమువారి దయవలన కొన్ని తొలగినవి కాని యింక కొన్ని అటులనేయున్నవి వానిన్నెల్ల తొలగించవలయునని ప్రభుత్వమువారిని యీసభవారు హృదయపూర్వకముగా కోరుచున్నారు

కొన్నిగ్రామములలో జాగీరు, మక్తాలలో గ్రామాధికారులు యీకులమందలి దీనవారిచే బలవంతముగా వెట్టిచాకిరిచేయించుకొనుచున్నారు చేయక నిరాకరించినవారిని నానా యిక్కట్టులు కలిగించి బాధించుచున్నారు కనుక అట్టివారిపై శ్రీనిజాంప్రభువర్యులు తమజన్మోత్సవసందర్భమున (౧౩౪౮ ౧౩౪౯లో) సెలవిచ్చిన ఫర్మాను అనుసారము వెంటనే తగుచర్యతీసుకొనవలసినదిగాకోరుచు యీవెట్టిచాకిరిఅపులను తొలగించునట్లు ప్రభుత్వమువారిని యీసభవారు కోరుచున్నారు

౫ మరియు, నిజాంప్రభువర్యులు మొగ్గలపన్ను నిషేధించినను యింకాకొన్ని జాగీరు మక్తాలలో బలవంతముగా వసూలుచేయుచునేయున్నారుగాన యీకులమువారి దుఃస్థితిని గమనించి దానినికూడ తొలగించవలయునని ప్రభుత్వమువారిని యీసభవారు కోరుచున్నారు-

(౬) ఆదికాలములో బ్రాహ్మణులనుండి వస్త్రనిర్మాణము జేసిన వాడుకరాజాలు, ప్రజలు పద్మశాలియను గౌరవపదమొసగియున్నారు గనుక యీకులమువారిని జాలె, సాలె,యను నీచనామములతో వాడుకొనుట మిగుల అనుచితము, ఇకమీదట అటుల వాడుకొనకూడదనియు, భూపతివ్యాకరణియమావళిలో "సాలె"యనియున్నదానిని "పద్మశాలి" అని మార్చవలయునని యు జనపరిగణన లెక్కలలో పద్మశాలీయులని చర్చించవలయుననియు ప్రభుత్వమువారిని యీసభవారు కోరుచున్నారు.

(౭) జరుగనున్న స్థానిక సంస్కరణములందు యీకులముయొక్క సంఖ్యననుసరించి పరిశ్రమలకుగా నేర్పరచబడుస్థానములందు ప్రత్యేక స్థానము యీజాతికి సంబంధించినవారి కొసగవలయుననియు అటులేజిల్లా తాలూకా, గ్రామకమిటీలందు నీజాతివారిని గావించవలయునని ప్రభుత్వమువారిని ఈసభవారు కోరుచున్నారు

(౮) ఈ కులమువారి వృత్తి చెడిపోయిన కారణమున చాల నీచస్థితికి వచ్చియున్నారు, కాన ప్రభుత్వమువారు పీకరెడ్డిగా ఫాక్టరీ పనిపనులను ప్రారంభము చేయుటకు సొసైటీలను గావించవలయునని ప్రభుత్వమువారిని కోరుచున్నారు

(౯) ఈ కులము వారి విద్యాభివృద్ధికై ప్రాథమిక శిక్షణలో ఉచితముగా విద్యగరపుటకు ఏర్పాట్లు గావించవలయునని ప్రభుత్వమువారిని యీసభవారు కోరుచున్నారు

(౧౦) ఈకులమునకు ఉన్నతవిద్యనభ్యసించు నవారికి స్కాలర్షిప్పులిచ్చి ఉత్సాహపరచవలెనని ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు,

(౧౧) ప్రభుత్వమువారి సైన్యాలకు కావలసిన గుడ్డలన్నియు నేతపనివారిచే నేయించి యీ జాతివారిని రక్షించవలయునని ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు

(౧౨) ప్రతిజిల్లా, తాలూకాలలో కేంద్రస్థలములలో జనసంఖ్యననుసరించి మా కులమువారికి తగు ప్రాతినిధ్యము యిప్పించవలెనని ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు

(౧౩) నిజాంరాష్ట్రములోని నేతయంత్రశాలలలో యితర రాష్ట్రీయులనుకాక మా జాతివారికి ఉద్యోగము నిచ్చినట్లయితే, యితర రాష్ట్రములకు వెళ్లుచున్న మా నిజాంరాష్ట్ర సోదరులు యీరాష్ట్రమందే నివసించగలరని ప్రభుత్వమువారిని యీసభవారు కోరుచున్నారు.

(౧౪) ఈ జాతీయుల తమతమ ఆచారసంస్కరణ ముగూర్చి ప్రచారముచేయు కార్యము చేరవేర్చుకొనునపుడు గ్రామాధికారులు ఆటంకములు ఆటంకము కలిగించకుండ జేయవలెనని ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు

(౧౫) మేము వంశపరంపరగా శ్రీప్రభువుగారి ప్రజలము గాన, ఈ తెలుపుకొనినట్లు త్వరలో నెరవేర్చి కాపాడవలయునని శ్రీ ప్రభువువారిని, ప్రభుత్వమువారిని యీ సభవారు వినయపూర్వకముగ ప్రార్థించుచున్నారు

(౧౬) వంశపరంపరగా వచ్చుచున్న పెద్దల అక్రమచర్యలవలన కులమునకు చాల అనర్థము వాటిల్లుచున్నది గాన, యికమీదట అయోగ్యులైన కులపెద్దలను తొలగించవలయుననియు, కులసంబంధమైన విషయములన్నియు నిర్ణయించుటకు ఆయా గ్రామములలో ఉత్తమ ప్రవర్తనులను కులాభిమానులను, పంచాయితి సంఘముగా యేర్పరచుకొనవలయుననియు, యీ సభవారు తీర్మానించుచున్నారు

(అ) పైన తీర్మానముప్రకారము మనలో యేర్పడే సంఘములన్నియు హైదరాబాదులోని ప్రధానసంఘమునకు అనుబంధముగా నుండవలయుననియు ఆయా గ్రామములలో సంఘము లేర్పరచుకొన్నవారు పదరుసంఘమునకు తెలియజేసి వారి సలహా ప్రకారము నడచుకొనవలయుననియు, యీ సభవారు తీర్మానించు చున్నారు

(౧౭) మన కులమువారి దరిద్రదశనుబట్టి చూచితే యింతవెచ్చములను పోషించే విధముగా లేదు కావున యికమీదట మనపురోహితులు అందరు నిర్బంధముగా త్యాగము చేయవలయునని నిర్బంధముగా చేయక, సంచారముచేయు బ్రాహ్మణ పురోహితులకు అనులేశ్యాగిమిచ్చుకూడదనియు, యీ సభవారు తీర్మానించుచున్నారు,

(౧౮) మన కులమువారు శుభాశుభకార్యములు అన్నియు పురోహితులచేతనే జరుపుకొనవలయుననియు, స్వకుల పురోహితులు విరోధముగా నడచు కులజాలపై ప్రముఖులు తగుచర్య తీసుకొనవలయునని యీసభవారు తీర్మానించినారు

(౧౯) మన కులబాలురకు ఉపనయనము సకాలమున తప్పక చేయవలయునని ఈసభవారు తీర్మానించుచున్నారు

(౨౦) మనకు సంబంధించిన తగవులెల్ల కోర్టు, కచ్చేరీలకు వెళ్లకుండ కులములో పరిష్కారము చేసికొనవలయుననియు దీనికి వ్యతిరేకించి నడచినవారు పదరుసంఘముయొక్క శిక్షకు పాత్రులగుదురనియు యీసభవారు తీర్మానించుచున్నారు

(౨౧) విద్య మనసంఘములో చాల కొరతగానున్నది గాన మనకుల బాలబాలికలకు తప్పక విద్యనేర్పింపవలయుననియు, ఈపనికి ఆయా గ్రామములోని యువకులెల్లరు సాయముగా యేర్పడి రాత్రిపాఠశాలలను పెట్టవలయుననియు ఈ సభవారు తీర్మానించుచున్నారు

(౨౨) మన కులమువారందరు ఆర్థికస్థితి వస్త్రవ్యాపారమునకొరకు ఇతరులచే నిర్మించబడిన వస్త్రముల నేతపకు ధరింపవలయునని యీసభవారు తీర్మానించుచున్నారు

(౨౩) మద్యపానము మహాపాపము వీరని దరిద్రమునకు హేతువు ఇకమీదట కులస్థులెల్లరు యీదురభ్యాసము మానుకొని కులగౌరవము నిలుపవలయునని యీసభవారు తీర్మానించుచున్నారు

(౨౪) మనరాష్ట్రములోని పద్మశాలీయులందరు ప్రతిజిల్లా, తాలూకా గ్రామములలో కులసంఘములు స్థాపించవలయుననియు, కేంద్రసంఘమువారు యోజనలు చేయవలయుననియు యీసభవారు తీర్మానించుచున్నారు

(౨౫) బహిష్కరించవలసిన దురాచారముల పరిత్యజించి సదాచారముల నెలకొల్పుట కులాభివృద్ధికి మిగుల యావశ్యకముగాన మనకులమువారు దురాచారములను విడనాడి సదాచారములను స్వీకరింపవలయునని యీసభవారు తీర్మానించుచున్నారు

(౨౬) ప్రస్తుత పరిస్థితులననుసరించి నిజాంరాష్ట్ర పద్మశాలీయుల ప్రచారమునకై ప్రత్యేకముగ నొక పత్రిక మిక్కిలి అవసరమైయున్నది గాన "దక్కన్ పద్మశాలి" యను పేరతో నొక పత్రికను ప్రకటించుటకు కేంద్రసంఘమువారు తగుయోచన చేయవలయునని యీసభవారు తీర్మానించుచున్నారు,

(౨౭) కులమునందు గలమనిచెప్పుకొని న్యాయము పీడించు గురువుల సేవలు మా కవసరములేదని యీసభవారు తీర్మానించుచున్నారు

(౨౮) తిరుపతి వెంకటేశ్వరస్వామివారి కల్యాణమహోత్సవములలో జరుగు కన్యాదానాది మర్యాదలు పద్మశాలీయులకు రావలసినదానిని వైష్ణవపాకవారు అన్యాయముగా "మేమే లక్ష్మీదేవికి పుట్టింటివారము" అనుచు మర్యాదలు పొందుట అక్రమమని యీసభవారు తలంచుచున్నారు

(౩౦) ఈసభవారి తీర్మానములు, అభిప్రాయములు కులజాలకు వచ్చజెప్పుచు కులాభివృద్ధికనుగుణ్యమైన పద్ధతులను బోధించుటకు తగినప్రచారకులను కార్యసంఘము యేర్పరుచవలయునని యీసభవారు తీర్మానించుచున్నారు

(అ) పదరుసంఘమునుండి ప్రచారకులు వచ్చినపుడు వారికి అగౌరవముచేయక సదరు మహాసభవారి తీర్మానములను కులజాలెల్లరు తప్పక ఆచరణలో పెట్టవలయునని యీసభవారు తీర్మానించుచున్నారు

(౩౧) గిద్దలూరునుండి డా॥ సేపూరి యెల్లకుందయ్యగారి సంపాదకత్వమున వెలువడు "సేవా" పత్రిక దక్కన్ పద్మశాలీయులకు చేయుచున్న సేవను అభినందించుచు నిజాంరాష్ట్ర పద్మశాలీయులెల్లరు చందాదారులుగాచేరి ఆదరించి రాష్ట్రమందంతటను విరివిగ వ్యాపింపజేయుటకు యీ సభవారు కోరుచున్నారు

(౩౨) నిజాంరాష్ట్ర పద్మశాలీయుల పురోభివృద్ధికి అఖండసేవజేసినట్టియు, జేయుచున్నట్టియు ఆయుర్వేదోద్ధారకులు "వైద్యానువైద్య" శ్రీమాన్ హకీం వనమాల నారాయణదాసుగారికి "దక్కన్ పద్మశాలికేసరి" యను బిరుదమును "వైద్యభూషణ" శ్రీమాన్ హకీం రావలు జనార్ధనస్వామి గారికి "దక్కన్ పద్మశాలి సంఘోద్ధారకులు" యను బిరుదమును యీసభవారు సమర్పించుకొనుచున్నారు

కార్యనిర్వాహక సంఘము

ఈక్రింది సభ్యులుగల కార్యవర్గ మెన్నుకొనబడినది

అధ్యక్షులు-వైద్యానువైద్య హకీం వనమాల నారాయణదాసు గారు, ఉపాధ్యక్షులు- వైద్యభూషణ హకీం రావలు జనార్ధనముగారు, కార్యదర్శి-కొండా రామదాసురావుగారు, సహాయ కార్యదర్శి-బత్తెంకల రామచంద్రయ్యగారు.

సాధారణ సభ్యులు

ఎక్కల్ దేవి రామచంద్రయ్య, వకోల వెంకటస్వామి, మంగలపల్లి నరసింహులు, ఎల్లండి అనంతయ్య, పగిడిమర్రి యల్లయ్య (హైకోర్టువకీలు), ఖ్యాతం వెంకటసెట్టి (హైకోర్టువకీలు), రామా బాల్లింగం, ఆం ల్లనరసింహం, గాసరి యరి రాజంగార్లు

గోలకొండ గ్రంధాలయము

లలిత

కర్త. శ్రీరాముల సచ్చిదానంద శాస్త్రిగారు
శ్రీ సావిత్రీ గ్రంధమండలి,
పూర్ణానందపేట, బెజవాడ

పుటలు ౧౫౦
వెల రు ౧-౦-౦

నిదియొక సాంఘిక నాటకము పదిఅంకము లు కలవు ప్రస్తుతము దేశమును కలవరపరచుచు న్న సాంఘిక సమస్యలిందు చర్చింపబడినవి భే దనమునకు పెద్దదిగా నున్నదగుటచే, భేదవాదు లూలముగ నుండుటకై కొన్ని సూచనలను గ్రంధ కర్తగారు పీఠికలో సూచించియున్నారు

ఇందు చర్చితమయిన సమస్యలను ఈ క్రిందివిధ ముగా వర్గీకరింపవచ్చును

౧. ఆశ్రమవాసులై విద్యాధ్యయనము చే యుటవలన ఉత్తమము అందువలన సౌశీల్యము, మహత్వసిద్ధి కలుగగలదు.

౨. విద్యాభ్యాసమునకై పరదేశములకు (ఇం గ్లండునకు) వెళ్లరాదు అట్టివారు మద్యమాంసా దులకు అలవాటుపడి హిందూత్వము నుండి భ్రష్టులగుదురు

౩. హరిజన దేవాలయ ప్రవేశము శాస్త్ర వి రుద్ధము.

౪ నాటకములలో స్త్రీలు వేషము వేయరా దను, అచ్చట స్త్రీపతనమునకు అవకాశములు గలవు.

౫ ఇంగ్లీషు విద్యాభ్యాసమువలన నిరుద్యోగ ము ప్రబలిపోవుచున్నది. వారికొరకు కర్మాగార ములు స్థాపించవలెను

ఇంకను పోలీసుల దౌర్జన్యము, దొంగస్వా మి కపటచేష్టలు, భగవద్భక్తులకు గిరిజంతులకు గలుగు కష్టపరంపర, పర్యవసానము వారికి జయ ము, నిరంకుశులగు రాజమంత్రుల సంపూర్ణ ప రాజయత్వము, మొదలగునవికూడ వర్ణింపబడి నవి

మాధవశర్మయొక్క భారత ధర్మోద్ధరణదీక్ష నిపుణముగా వర్ణింపబడినవి, ఇందలి మనోహరమ యిన పాత్ర లలిత ఈమె విద్యావతి, కళావతి రూపవతి, శీలవతి, విశేషించి సమయోచితబుద్ధి చాతుర్యముగల దక్షురాలు, ఇప్పటి కల్లోలపరి స్థితులలో ఆదర్శప్రాయమగు స్త్రీగా నీమెను కవిగారు సృష్టించినట్లు కనపడుచున్నది హరిజ న దేవాలయ ప్రవేశ విషయములో అనుకూలవా దులచర్చలు చప్పచప్పగానున్నవి హిందూముస్లిం తగాదాలున్నవి కావున స్వరాజ్యమిచ్చుటకు వీ లులేదని ఇంగ్లీషువారు చెప్పినట్లుగా, మాలమా దిగులలోని సంఘములోని విభేదములను చూ పి, యీ సమస్య కవిగారు నెట్టివేయించి నారు.

"ఇందు శ్రీశాస్త్రిగారు సనాతనాధునాతన నాగరకతాసక్తచిత్తుల భావములుగా చిత్రిం చి ప్రాచ్యపాశ్చాత్యసంస్కారభావతరంగముల సంగములపై చక్కగా ప్రదర్శించి, సామాజిక జనసముల నానంద ముప్పొంగునట్లు కథావ స్తువును సకలసభరితముగా బ్రిస్తరీకరించియు న్నారు"

కథాసంవిధానము, పాత్రపోషణము హృదయ ంగమముగానున్నది ఇప్పటి భారతీయుల పరిస్థితుల యొక్కయు, భారతీయ వ్యక్తులయొక్కయు ప్ర తింబములిందుగలవు, కవిగారు సనాతనధర్మాభి మానులనియు, వారి వైదుష్యమపారమైనదనియు, నను మాధవశర్మ పాత్ర తెలుపుచున్నది ధా ర్మిక సాంఘికవిషయములలోను భాషావిషయ ములలోను ఉభయవాదుల దృష్టిని ప్రస్ఫుటింప చేయుటకు కవిగారు ప్రయత్నించుచున్నారు

పద్యములు మనోహరముగానున్నవి శైలి చ క్కగానున్నది. పాత్రోచితమైన భాష వాడ బడినది

ప్రాతవడిన పురాణకథలను చర్విత చర్వణము గ రచించక ఇట్టి సాంఘిక నాటకముల వ్రాసి నందులకు కవిగారెంతయు నభినందనీయులు ఇ ప్పుడు సాంఘికనాటకముల అవసరమే యెక్కు వగానున్నది, కవిగారు పెక్కు సాంఘికనాటక ములను విరచించి సంఘోన్నత్యమునకు తోడ్ప డుదురుగాక!

హమారీజబాన్

కర్త "వాళ్ పరస్తు" ప్రకాశకులు, హిందూ బుక్కుడిపో అబిదురోడ్, హైద్రాబాదు దక్కన్ వెల తెలుపబడలేదు

ఇదియొక గ్రంధము ౧ంపుటలది "జమానా" అను ఉర్దూమాసపత్రికలో ౧౯౩౭-౧౯౩౮లో ఉర్దూహిందీ విషయమై జరిగినవాదవివాదములను ఎత్తి ఒక గ్రంధరూపకముగా ప్రకటించి ప్రకాశ కులు దేశీయులకు మహోపకారమొనర్చినారు గాంధీగారి సత్యాగ్రహోద్యమమునాటి ప్రారం భమయ్యెనో అనాటినుండియే గాంధీగారే హిందీ అఖిలభారత వ్యవహారభాషగా ఇంగ్లీషుకుబదులు గా నుండవలెనని బోధించిరి అయితే వారొకటి ఉద్దేశిస్తే తుదకది హిందూముసల్మానుల సమస్య గా బయలుదేరినది హిందీ-అనగా సంస్కృత పదభూయిష్ఠమైనదానికిని-ఉర్దూ అనగా ఫార్సీ అరబీపదభూయిష్ఠమైనవానికిని-నేనేతగుదును-నే నేతగుదును అనుమహికము మొదలయ్యెను నాటికి రేమంచిదని రెండుభాషలును వాదించు చున్నవి యథార్థముగా నాలోచించిన రెండును త్రోసివేయదగినవిపుతే మాకు నాగరినిమిద్దు ఉర్దూ ఫార్సీలువద్దు నాగరిలిపిలో శాస్త్రీయమై నవ్యవిభాగమున్నది దాని నంగీకరింతుము లిపి మాత్రము సంస్కరింపవగినదై యున్నది. ఉర్దూ లో అన్యదేశీయులగు అరబీ ఫార్సీ భాష ఉన్నవని యు అందుచేత హిందీయే అఖిలభారతవ్యావహా రికభాషగా నుండదగినదనియు సహ్యేద్ ఇబ్న హుసేన్ హారిఫ్ అనువారును ఆగామహమ్మదు అబ్బాస్ షస్త్రీ అనువారును నిరూపించినారు ఈయిద్దరివ్యాసాలును ఈ గ్రంధములలోనున్నవి

ఉస్మానియా విద్యాపీఠములోని ఉర్దూ ఫార్సీ అరబీపదాలతో పూర్తిగా నిండినపదము, అట్టి ఉర్దూప్రాధాన్యతవలన నూటికి తొంభదిమందికిపైగా నున్న హిందువులకు చాల అపకారము జరుగుచు న్నదనియు ఈ గ్రంధములో అయివారు తావుల విపుల చర్చచేసినారు ఈ గ్రంధములో ఒక విశిష్టత యేమన ఉర్దూకు మహమ్మదీయులు తమమతభాష గా చేసిరనియు అందుచేత అది హిందువుల కె న్నటికిని మాతృభాష కాజాలదనియు అనేకో దాహరణములచే నిరూపించినారు మొత్తానికి గ్రంధమును ప్రతిహిందీ ఉర్దువిద్యావంతుడును చ దువవలెను. నిజాంరాష్ట్రమువారికిది ముఖ్యసమ స్యగానున్నది కాన వ్యాసకర్తల అభిప్రాయాలె ట్లున్నా విషయగ్రహణానికి చాలాముఖ్యము ప్రతివారును చదవవలసిన గ్రంధము

వైరా ప్రాజెక్టు పాలేరు ప్రాజెక్టు నమ్మకమైన జలాధారములు గావు

ఈప్రాజెక్టులకు రెంటికినివచ్చెడి వాగులు ఆ నగా నీరుతెచ్చెడివాగులు స్వల్పదూరము సంపు ట్టి ప్రవహించునట్టివి ఈ వాగులపొడవు రమారమి ౨౫ మైళ్లకంటె యెక్కువగాలేదు కావట్టి యీ ౨౫ మైళ్లలో పెద్దపెద్దవర్షములు కురిసి యుండినగాని యీ ప్రాజెక్టులు ఎండనేరవు ప్రథమమున మృగశిర ఆర్ద్రకార్తెలలో అట్టివర్షము లు కురియుట అరుదుగానున్నది కురిసినను అప్రదేశములోనే కురియునుకొనుట విచారణీయము కావున యీప్రాజెక్టులు ప్రప్రథమున నిండుట లేదు యెప్పుడో వెనుకబడినవర్షములు కురువగా కురువగా పుష్యమీ ఆశ్లేష కార్తెలలో నిండుచు న్నవి నిండినను యేసంవత్సరపునీరు ఆ సంవత్సర పు అబిపంటతోనే అయిపోవుచున్నది? ముందు సాంఖు నాటుపడేవరకు పరిపోయెడినీరైననుస్థా నలేకుండాపోవుచున్నవి, ఈకారణముచేత రైతు లు భూమి కాస్తుచేయు ప్రయత్నమునకు వీలుగా లేదు ఒకొక్కసంవత్సరములో యీప్రాజెక్టులు యెప్పటికిని నిండక యిటురైతులను అటు ప్రభుత్వమునుకూడ నష్టపరచుచున్నవి ఇట్టి పెద్ద ప్రాజెక్టులు నీరుకొరుగలేని నమ్మకమైన జలాధా రములుగానుండవలెను ఇనుక వైరా ప్రాజెక్టును మున్నేటినుండికాలువత్రవ్వించినచో నమ్మకమై న జలాధారముగానుండగలదు. మున్నేరులో ను న్నది, మున్నేటికి పూర్వీకులచేకట్టింపబడిన ఆనక ట్ట ఎత్తుప్రదేశములో తీర్థాలవద్ద యిదివరకే వుం డియున్నది అట్టి ఆనకట్టనుండి సుమారు ౪ మైళ్ల కాలువ త్రవ్వించినయెడల వైరాప్రాజెక్టునకు నీరు సమృద్ధిగవచ్చును ఆ మూనకట్ట కంటెకి నిస్సందేహముగా నీటిపారుదల కాగలదు, ఈ పని మిగుల స్వల్పఖర్చుతో కాగలదని మా రైతులందరి అభిప్రాయము కావట్టి ప్రభుత్వము వారీవిషయమై త్వరలో ఆలోచించుటకు ప్రార్థించుచున్నాము

పాలేటి ప్రాజెక్టుకు ఆకురేటినుండి నీరు సప్లయిచేయవలెను ఈవిషయమై ప్రభుత్వమువారి సవరకే కొంత ఆలోచించియున్నట్లు తెలిసినది- ఆపని యెందుకు ఆపియుంచబడినదో తెలియదు కావున యీవైరా, పాలేరుప్రాజెక్టులు రెంటికి ని మున్నేరు, ఆకేరులనుండి నీరు తీసుకొనివచ్చి యీప్రాజెక్టులను నమ్మకమైన జలాధారములు గా చేయవచ్చును వెంటనే దొరతనమువారు ఈ రెండుపనులను చేయించుటకు పూనుకొని ప్రభు త్వమునకు లాభమును రైతులకుత్సాహమును క ల్గించుటకు కోరుచున్నాము

ఇట్లు
౧౫-౫-౪౦ } జంగా హనుమయ్యచౌదరి
ప్రెసిడెంటు
వైరాప్రాజెక్టు రైతుసంఘము

భగవాన్‌లాల్ నారాయణ్‌జీ

సంవత్సరము చందా
౭ హాలి రూపాయిలు
ఆరుమాసాలకు
౩ రూపాయిలు
బ్రిటిషిండియాలో
సం॥ చందా
౫-౮-౦ కల్దారు
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only
Popular Paper
that reaches
The masses
In the Dominions

Best Medium
for
Advertisement

Volume 15 | Hyderabad-Dn. | Thursday 30 May 1940 | Number 8

బీదరు ఘోరములు

ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు(దక్కన్), తీదు ౨౯

ప్రభుత్వప్రకటనశాఖనుండి ఈక్రింది ప్రకటన వెలువడినది —

౧౫౦౦౦మంది జనముగల బీదరుపట్టణములో మార్చి ౨౯వ తేది సాయంకాలము జరిగినసంగతు లనుగూర్చి ఇదివరకొక ప్రకటనను ౧౯౪౦వ మార్చి ౩౧వ తేదినాడు ప్రకటించియుంటిమి.

తెలిసిన సమాచారమేమనగా బహిరంగము గా గంజలో హైత్వధరించిన ఒకహిందూయువకుడు ఒక ముసల్మాను బండిని నిప్పుకాల్చి గాయపరచగా, ఆనేరస్థుని అరెస్టుచేయుటలో అలక్ష్యమునకు ఓర్వలేక అతృప్తిజెందిన ముసల్మానుల గుంపొకటి అగంజానువిప్పుంటించెను పోలీసు ఖుఫ్యాశాఖ నాయబ్ సదర్ నాజింఅగు అండర్సన్ గారి అభ్యాసానుసారము పోలీసు విచారణలు జరిగించబడినవి అండర్సన్ గారు హైదరాబాదునుండి ఆ రాత్రివచ్చిరి తర్వాత నాయబ్ సదర్ నాజిం అక్ .వి. అయ్యంగారుగారి సన్నిహితపర్యవేక్షణలోను విచారణజరిపించబడినది అదిమొదలుకొని ప్రభుత్వమువారు మరే ప్రకటన జేసినను, న్యాయస్థానములలో విచారణకై పెట్టబడనుండిన హిందువులపక్షమునకును ముసల్మానుల పక్షమునకును అన్యాయము జరుగవచ్చునని తలచిరి సంఘటన మరుసటిరోజు బాదెహుమాయూ అధ్యక్షులవారు కొందరు హిందూప్రతినిధులకును, ముసల్మాను ప్రతినిధులకును ఈసంఘటనను దాచిపెట్టుకేయుంచి, దానినుండి మరియొక సాంఘిక సంఘర్షణ పుట్టకుండునట్లు జాగ్రత్తవహించుటకై స్వయముగా విన్నవించిరి

కొందరు ఇటీవలి బీదరుసంఘటనను రాజకీయప్రయోజనములకై ఉపయోగించుచున్నారని యు, అయితే, ఈసంఘటనతో సంబంధముగల వ్యవహారములు న్యాయస్థానములలో నున్నవి గనుక ను ప్రభుత్వమువారు అదురంతములో సంబంధముగల విషయములలో క్రొత్తప్రకటనలను చేయజాలరనియు ఒక చిన్నప్రకటనను ఏప్రిలు ౧౬వ తేదినాడు చేయుట అవసరమని ప్రభుత్వము వారి కనిపించెను నష్టవిషయములో బయటిపత్రికలలో కొన్ని విపరీతముగ ఎక్కువనష్టమును చెప్పిరని ప్రభుత్వమువారు చెప్పగలరు

ఈలోగా గంజాను పూర్వస్థితికి తెచ్చు విషయమునకు సంబంధముగల అధికారులు లోకల్ఫండు శ్రీవత్ యుంజనీరుగారియొక్కయు టౌన్ప్లానింగ్ ఆఫీసరుయొక్కయు సహాయముకోయన్నించుచున్నారు

కొన్ని బయటిపత్రికలలో నష్టము రూ౫౦౦౦లక్షలని చెప్పబడినది ౧౫౦౦౦మంది జనసంఖ్యమాత్రమేకలిగి ముఖ్యవాణిజ్యకేంద్రముగాని చిన్నపట్టణమగు బీదరులో యింతనష్టమెట్లు పొసగగలదు? గంజాలోనుకొణములు, చాలకొద్ది ౨౦ ౧౫ కమీనికసించనట్టివి దుకాణములుయింట్లు పట్టణములో యితరచోట్లలోనున్నవి నష్టపడినదుకాణములను ఈవిషయములలో పరిచయముగల అధికారులచే జాగ్రత్తగా పరిశీలింపజేయగా, చాల సందర్భములలో ఇప్పుడునష్టపడగా మిగిలియున్న దానిలో చాలకొద్దిభాగము భవనములే పాడైనవియు, రూ౫౦౦౦౦లకు మించని ఖర్చుతో గంజాలోనిదుకాణములను మరల ఏర్పాటు చేయవచ్చుననియు తేలినది బీదరుతాలూక్దారుగారు నష్టపడిన వారికి సహాయార్థమొక నిధిని ప్రారంభించుటయే గాక వర్తకులకు అనేకవిధములు సహాయము చేయుచున్నారు జనుల మొత్తము మీద ఉపద్రవము కలిగిన ప్రజకు తగిన సంగతులను స్థితిలెమిసహాయము చేయు ఆచారప్రకారము ప్రభుత్వము వారు తాలూక్దారుగారి సహాయనిధికి రూ౫౦౦౦లను ఇచ్చినారు ఈమొత్తమునువారు గంజాదుకాణములలో చెడినభాగములను పునర్నిర్మించుటకై తమ స్థానికసంఘముతో ఆలోచించి తెరుకతోచిన ప్రకారము వ్యయపరచవచ్చును గంజాను గంజాకు పోవుభాటలను పూర్వముకంటె బాగుచేయుటకు కూడ అవకాశమొసగబడును ధనసహాయములేక తమవ్యాపారము సాగించలేని దుకాణదారులకు సహాయపడుటకై రూ౨౫౦౦౦లకుమించ ప్రభుత్వమువారు ఈనిధికిచ్చినారు కరెన్సీనోట్లు నష్టమైనవారలు చెప్పుకొనవచ్చునని గావించినప్రకటననను సరించి రూ౩౦౦౦ల మట్టుకు మాత్రమే అడిగినారు వారలకు, భారతదేశమందంతటను కరెన్సీనోట్లవిషయమున అమలులోనున్న నిబంధనల ప్రకారము రూ౧౫౦౦ల మట్టుకు ఇప్పించినాము మరికొంతమంది అడిగిన దానివిషయమై పరిశీలన చేయుచున్నాము.

నిజమును చిన్నదియు ముస్లిమువారికి కలిగిన నష్టమువిషయములో, దీనినిసరిగా పరిశీలించుట సాధ్యముకాదు అయితే దుకాణదారు లనేకులు చిన్నచిన్న వ్యాపారములుచేయువారలు మంటలనుండి చాలాసొత్తును పోలీసులు బయటికితీసినారు భూమిక్రింద గోదులనుండి చాలా ధాన్యము బయటికితీయబడినది అంతకొద్దివ్యాపారము గల గంజలో కొన్నిపత్రికలలో ప్రకటించబడిన పెద్దమొత్తములలో చాలకొద్దిభాగముమాత్రమే మొత్తముమీద నిజముగా నష్టమైయుండును

న్యాయస్థానములలో చర్యలను ప్రభుత్వమువారు మన్నించియున్నారు తగినసమయమువచ్చినపుడు న్యాయస్థానచర్యలవల్లగాని ఇతర విధముగాని ఆరుదంతాలవిషయములో పరిపాల నసంబంధించి అవసరమనిపించు చర్యను ప్రభుత్వమువారు గైకొనగలరు

జోకల్ గ్రామ అల్లరులు

జోకల్, తీదు ౨౧

నాందేడుజిల్లాలోని జోకల్ గ్రామములో హిందువుల ఊరేగింపు సందర్భమున ఆర్యసమాజికులకును ముసల్మానులకును తగువులాట ప్రారంభమయ్యెను ఈ తగవులాటలో చాలమంది గాయపడిరి ఒకముసల్మాను చాలా అపాయస్థితిలో నున్నాడు ఒకడు ముసల్మాను, ౧౨ గురు ఆర్యసమాజికులు ఈ అల్లరుల విషయములో పట్టుకొనబడిరి కోత్వాలి మొహరమీను గారు నండేడ యస్ యమ్ రెడ్డిగారు కేసుదళముతో జోకల్ కు వచ్చినారు నాందేడు సుబేదారుగారు, వహా అబ్దుల్ హసను అవ్వల్ తాలూకుదారుగారలువచ్చి కోత్వాలి మొహరమీను గారితో మాటాడి అక్కడి తగు పెద్దమనుష్యుల విచారించి గవర్నమెంటు వైద్యాలయమునకుపోయి గాయపడినవారిని చూచి ఓదార్చుట నాందేడునకు పోయిరి అటనుండి ఔరంగాబాదునకు వెళ్ళిరి

(మరింత ఉండి)

పూజారికి యావజ్జీవశిక్ష

హైదరాబాదు(దక్కన్) మే ౨౯

నిన్నటిరోజు హైకోర్టు న్యాయస్థానములో నవాబు మీరు అక్బరలీఖాన్ ఉన్నత న్యాయమూర్తి జారీలయొక్క అభిప్రాయముతో ఏకీభవించుచు గోపాలుదాసు పూజారి నర్సింగుబాబాలకు పంచ రమేషామికి యావజ్జీవ శిక్షనొసగిరి

ఉస్మానియాదవాఖాన గుంభకోణపురీనాడు ఒక గోర్వకుడు పాలు పెరుగు అమ్మకొని వచ్చినప్పుడు పాలుకొనుటకని పిలువగా పోయెను, గొల్లపడుచు నగరిపైగల నగలను అపహరించుటకుగాను హత్యచేసి యుండెనని అభియోగము పూజారిపై మోపబడియుండెను

ఒక ఉపాధ్యాయురాలి తొలగింపు

హైదరాబాదు(దక్కన్) తీదు ౨౦

ప్రభుత్వ ప్రకటన శాఖవారిక్రింది ప్రకటన పంపినారు

విద్యాశాఖలో ఒక ఉపాధ్యాయురాలు ఇస్లాంమతములో చేరుటచే ఆమెను తొలగించిరని ఒకవార్తను కొన్ని స్థానికపత్రికలు ప్రకటించినవి ఈమాట అసత్యము నిజమేమనగా, ఆ ఉపాధ్యాయురాలు ఇస్లాంమతములో చేరుటచే ఆమెను తొలగించలేదు ఆమెనుగురించిన ఇతర తీవ్రములైన ఆరోపణలను విచారించగా తేలినఫలితమునుబట్టి ఆమెను తొలగించవలసినది మతము మార్పు ఆయుపాధ్యాయురాలి యిష్టము దానికిని ఆమెను తొలగించుటకును ఎట్టి సంబంధముగాని ఉండజాలదు ఆమె చేసిన మురాశాలవిషయములను విద్యాశాఖవారు తమశాఖ పరిపాలనా క్షేమదృష్టితో పరిశీలించుచున్నారు

ప్రధానమంత్రిగారు

హైదరాబాదు(దక్కన్)తీదు ౨౨

ప్రధానమంత్రియగు రైట్ ఆనరబిల్ సర్ అక్బర్ హైదరిగారు హైదరాబాదు పురపాలక సంఘముయొక్క కమిషనరుఅగు నవాబు మెహిదీనవాజ్ జంగ్ గారితోకలిసి అస్జల్ నగర్ ప్రక్కనున్న సయ్యద్ అలీగూడ ప్రదేశమునకు తీదు ౧౯వ తేదినాడు పోయిచూచిరి

ఇది సర్ఫేఖాస్ ఇలాకాలోనిది దీనిని హైదరాబాదు పురపాలకసంఘమువారి పాలనలో చేర్చుచున్నారు

పిల్లి కేసు

హైదరాబాదు' దక్కన్ మే ౨౫

వరల మే ౨౫వ తేది విక్టోరియా జనానా హాస్పిటలు పిల్లికేసు విచారణకువచ్చెను ఈ కేసు యింకను పూర్తికాలేదు

ప్రభుత్వమువారు యిందునుగూర్చి ఒక సిస్టర్ యిద్దరు నర్సులు ఉద్యోగమునుండి తొలగించినారన్న మాట నిజముకాదనియు, యింకా అభియోగము విచారణయందే యున్నదనియు, సంగతి తెలియుచున్నది

బాలికల ఉన్నతపాఠశాల సుల్తానుబజారు

హైదరాబాదు, (దక్కన్) తీదు ౨౭

ఈ పాఠశాలనుండి గత మార్చినెలలో బొంబాయి మహిళా విశ్వ విద్యాలయము యొక్క ప్రవేశ (Entrons) పరీక్షయైన (౩) గురిలో ఈక్రింది ముగ్గురు ఉత్తీర్ణులైనారు

(౧) ఏ సుందరమ్మ
(౨) ఎ ఆర్ కమలాదేవి
( ) వేంగిపురము జయలక్ష్మి

పాఠశాల కార్యదర్శి

లింగాయతుల మహాసభ

హైదరాబాదు,దక్కన్), తీదు ౨౭

గుల్బర్గాలో లింగాయతుల మహాసభ జరుగవలసియుండెను కానిఅదిఆగినది ముందు దానికై దజుపవలయునో కార్యకారిణీ సంఘము నిర్ణయించగలదు

బాగాయతు తాలుక్దారు

బాగాయతు తాలుకదారిపైన మౌల్వీ మహమ్మద్ శేకుగారు యిదివరకు పనిచేయుచుండిరి ఇప్పుడువారు మహారాజాబహదూర్ స్టేటు కార్యదర్శిగా మార్చబడిరి, వారిస్థానమున మౌల్వీ రహమతుల్లాషరీఫుగారు అవ్వల్ తాలుకదారుగ నియమింపబడిరి

భారత దేశాశయము

క్రొత్త యిండియా సెక్రటరీ ప్రకటన

బ్రిటిషు పార్లమెంటు కామన్సుసభలో భారతదేశ సమస్యను గురించి ఇండియా సెక్రటరీయగు యల్ యస్ ఆమెరీగారు ప్రకటన గావించుచు ఇట్లు చెప్పిరి —

"భారతదేశములో యిప్పుడుయేర్పడియున్న ప్రతిష్టంభన త్వరలో అంతమొందునని ఆసించుచున్నారు, భారతదేశ స్వరాజ్యరూపమును నిర్ణయించుటలో భారతదేశమే ప్రాముఖ్యము వహించును, ఈవిషయమున బ్రిటను సలహాయిచ్చుటేగాని శాసించదు బ్రిటిషుకామను వెల్తులో ఇండియా అన్నిదేశములతోపాటు స్వతంత్రతకలిగి సమానభాగము పొందునట్లుజేయుటయుటయే ప్రభుత్వముయొక్క ఆశయము

ఇదివరకు వాగ్దానముచేసినట్లు ౧౯౩౫వ సం॥పు చట్టమును, అదిదేనిపై ఆధారపడియున్నదో అభిధానమును యుద్ధానంతరము అరిగి పరిశీలనచేయుటయందు చర్చలు గాయబారములు జరుగునని బ్రిటను శాసించదు

ఇప్పుడైనను తాత్కాలికములైన విభేదములు పోగొట్టుకొని రాష్ట్రీప్రభుత్వములందు తిరిగిమంత్రులు త్వరలో వచ్చెదరనిఆశించుచున్నాను

కాంగ్రెసు అధ్యక్షుని అభిప్రాయము

ఇండియా సెక్రటరీగారి ఈప్రకటనలో బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధులు భారతదేశాశయమును గురించి మామూలుగా పాడుచున్న పాటతప్ప క్రొత్తది యేమియులేదని కాంగ్రెసు అధ్యక్షుడగు అబుల్ కలాంఅజాదుగారుఅభిప్రాయమిచ్చినారు

పండిత జవహర్లాలు గారు ఇండియాసెక్రటరీగారి ప్రకటనపై విమర్శించుచు "భారతదేశమును తాను పోషకమైన యజమానిననియు, అప్పుడప్పుడు మనలను అభిప్రాయములను తెల్లడించుచుండనిచ్చునంత ఔదార్యము గలదాననియు భావమును బ్రిటిషుప్రభుత్వము సంపూర్ణముగ వదలుకొనవలెను అనిచెప్పినారు

కాచిగూడ హిందు స్మశానవాటిక

(స వి)

హైదరాబాదు, (దక్కన్)తీదు ౨౦

ఇదివరకు హిందూస్మశానవాటిక అభియోగము మూడవతరగతి నాజింగారిసన్నిధిలో పాండురంగశాస్త్రీ సయ్యదు అబ్దుల్ కాదరు మొదలగు గారలమధ్య నడచుచుండెనుగదా! ఈరోజు పాండురంగరావుశాస్త్రి బొజ్జనరసిములుగారల జామీనులను తీసికొనుటకు తేది నిశ్చయింపబడియుండెను నిందితులతరఫున హకీం సయ్యదలీగారు పనిచేయుచుండిరి వారు కన్నుదోషము తోనున్నందున తేది మార్చబడినది రాబోవు ౩ అమర్దాదు ౧౩౪౯ ఫసలీ రోజున విచారణకు వాయిదావేయబడినది

సిద్ధిఖుగారికి పండితనెహ్రూగారి సమాధానము

పండిత జవాహర్లాలు నెహ్రూగారు మహమ్మద్ సిద్ధిఖుగారు ఇటీవలవ్రాసిన లేఖకు దీర్ఘమైన సమాధానమిచ్చుచు, తానిదివరలో చెప్పిన అభిప్రాయములనే మరల చెప్పినారు

నెహ్రూగారు తుదకు ఇట్లువ్రాసినారు."నేను హైదరాబాదు ప్రభుత్వమునుగురించి బాధ్యతలేని ఆక్షేపణలు చేసినానని మీలేఖలో వ్రాసినారు నిజముగానిమాటను దేనినైనను నేను చెప్పియున్నచో, నేను దానిదానిని ఉపసంహరించుకొనగలను"

Printed and Published by, G Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad i n Edit Reddy B. A. B. L.